# ఇంటర్నేషనల్ పెంటికోస్టల్ హోలినెస్ చర్చ్

సౌత్ ఇండియా

IPHC

# సండే స్కూల్ పాఠాలు

(Vol. 1)

Kid's Sunday School Place

నీవు : చూసావా , నీవు ________ గా (జంతువు పేరు) పిలువ బడటానికి కారణం ఆదాము నీకు ఆ పేరు పెట్టడం వలననే.

పప్పెట్ : అద్భుతం! ఇక ఏమాత్రం ఆలస్యం చేయకుండా నా పేరు నాకెలా వచ్చిందో నా స్నేహితులందరికీ చెప్తాను.

## సృష్టి-పటాలు

***ఈ ఆక్టివిటి ద్వారా పిల్లలు ఏడు రోజుల సృష్టినిగురించి తెలుసుకుంటారు.***

**కావలసిన వస్తువులు:**



ఏడు కాలి అట్టడబ్బాలు,
వాటిని చుట్టడానికి గీతలు లేని మాములు పేపరు
ఏడురోజుల సృష్టికి సంబందించిన చిత్రాలు,.

**సిద్ధపాటు:**

తరగతికి ముందు ఏడు కాలి అట్టడబ్బాలు తీసుకొని వాటిని పేపరుతో చుట్టి అతికించండి. ఏడు సృష్టి చిత్రాలలో ఒక్కొక్కటి ఒక్కొక్కడబ్బాకు అతికించండి. ఈ విధముగా ప్రతి డబ్బాకు ఒకవైపున చిత్రాన్ని అతికించండి వాటిని చేయడం ముగించిన తరువాత సృష్టికి సంబందించిన ఏడు వేరు వేరు చిత్రాల డబ్బాలు మీదగ్గర ఉంటాయి.

**తరగతిలో మీరు చేయవలసింది:**

పిల్లలందరినీ మీ ముందు క్రింద కూర్చొబెట్టుకొండి. మీకు వీలైతే మీ తరగతి పరిమాణమును బట్టి పిల్లలను బల్ల చుట్టు కూర్చునే ఏర్పాటు చేయవచ్చు. ఈ రోజు వారికి ఒక ఉత్సాహకరమైన ఆక్టవిటి ఉందని చెప్పండి. ఈ రోజు మనము ఏ విధంగా ఆకాశములలో, భూమిలో ఉన్న సమస్తమును కేవలము ఏడు దినములలో దేవుడు సృష్టించాడో తెలుసుకుంటామని చెప్పండి. సృష్టికి సంబంధించిన చిత్రాల డబ్బాలు తారుమారయ్యాయని వాటిని సరైన వరుసలో పెట్టడానికి వారి సహాయం మీకు అవసరమని చెప్పండి. చిత్రాలన్నీ కనిపించే లాగున డబ్బాలన్నీ వారి వైపు త్రిప్పండి. మీరు కథను వివరిస్తుండగా ముఖ్య మైన పదాన్ని ఆధారంగా వారు డబ్బాలన్నీ సరైన వరుసలో పెట్టునట్లు సహాయంచేయండి. కథలో ఒక్కొక్క భాగము చదివేటప్పుడు అప్పుడప్పుడు విరామం ఇచ్చి వారికి మీ చేతనైనంత సహాయం చేయండి. ఈ ఆక్టివిటి ద్వారా దేవుడు సమస్తము సృష్టించాడని పిల్లలు తెలుసుకుంటారు. ఏడు రోజుల సృష్టిని గురించి ఒక అవగాహన వారికి కలుగుతుంది మరియు వారు లెక్కించడముకూడ నెర్చుకుంటారు.



# 1. దేవుడు అధ్భుత సృష్టికర్త

**పాఠ్య ఉద్దేశ్యము:**

దేవుడు ఈ అద్భుత ప్రపంచమును ఎంత ప్రేమ, నైపుణ్యములతో సృజించినాడో ఈ పాఠము ద్వారా పరిచయముచేయబడును.

**పిల్లలు వచ్చునప్పుడు: (15 నిమి)**

పిల్లలందరు కూడుకొనినప్పుడు గదిలోని వేరువేరు ప్రదేశములలో జంతువుల బొమ్మలు ఉంచండి. పిల్లలను గదిలోని జంతువుల బొమ్మలను పరిశీలించి అవి ఏ రకమైన జంతువులో చెప్పుటకు సమయం ఇవ్వండి. నిజ జీవితంలో వారు ఎప్పుడైన ఇలాంటి జంతువులను చూసారా లేదా అని అడగండి. వారు ఎప్పుడైనా జూ (zoo) వెళ్ళి దేవుడు సృష్టించిన ఈ వివిధ రకములైన జంతువులను చూసారా లేదా అని అడగండి

**ప్రారంభ ప్రార్థన మరియు స్తుతి ఆరాధన: (5 నిమి)**

**కంఠత వాక్యము: (7 నిమి)**

ఆదియందు దేవుడు భూమి ఆకాశములను సృజించెను (ఆదికాండము1:1)

**బైబిలు కథ: (15 నిమి)**

దేవుడు భూమిని ఆకాశమును మరియు అనంత విశ్వమును సృష్టించాడు అని పిల్లలకు వివరించండి. దేవుడు మనలను ఎంతో ప్రేమించి ఈ అందమైన లోకములో మనము నివసించు నట్లు సృజించెనని వివరించండి. 'దేవుడు ఆకాశమును, భూమిని సృష్టించిన ఈ అద్భుతమైన కథను వివరించినప్పుడు జాగ్రత్తగా, శ్రద్ధతో వినండి. కథను ముగించిన తరువాత మిమ్ములను కొన్ని ఆసక్తికరమైన ప్రశ్నలను అడుగుతాను' అని పిల్లలకు చెప్పండి.

**వాక్య భాగము:** ఆదికాండము 1 అధ్యాయము

**చర్చించవలసిన ప్రశ్నలు:**

1.ఈ రోజు మనం కథలో ఏమి నేర్చుకున్నాము? (దేవుడు భూమ్యాకాశములను సృజించుట)
2.వెలుగును మరియు చీకటిని ఎవరు చేశారు? (దేవుడు)
3.ఆకాశమును మరియు నీళ్ళను ఎవరు చేశారు? (దేవుడు)
4.ఆరిన నేలను మరియు చెట్లను ఎవరు చేశారు? (దేవుడు)

5. సూర్యుని మరియు తారలను ఎవరు చేశారు? (దేవుడు)

6. ఆకాశ పక్షులను మరియు జల చరాలను  ఎవరు చేశారు? (దేవుడు)

7. అడవు జంతువులను, పశువులను పురుగులను ఎవరు చేశారు? (దేవుడు)

8. మనలను ఎవరు సృజించారు? (దేవుడు)

**వినోద సమయము: (10 నిమి)**

ఆదాము జంతువులకు పేర్లు పెట్టుట(స్కిట్)

**ప్రత్యామ్నాయ వినోద సమయం: (10 నిమి)**

సృష్టి-పటాలు

**ముగింపు ప్రార్ధన / అల్పాహారము: (10 నిమి)**

దేవుని ప్రేమ కనికరముల కొరకు కృతజ్ఞతతో ప్రార్దన ప్రారంభించండి. ప్రార్ధన చేసిన తరువాత జంతువుల రూపములో ఉన్న తినుబండారాలు పిల్లలకు అల్పాహారంగా ఇవ్వండి.

**ముగింపు కార్యక్రమము:**

పిల్లలు వెళ్ళుటకు సిద్దపడినప్పుడు గదిలో ఉన్న జంతువుల స్వరాలను. అనుకరించునట్లు చేయుడి మీరు ప్రార్దన చేసే సమయంలో పిల్లలు మీతో ఏకీభవించి దేవుని ప్రేమ కనికరముల కొరకు మరియు ఇంత అందమైన ప్రపంచమును మనకొరకు చేసినందుకు కృతజ్ఞతలు చెల్లించేవిధంగా ప్రోత్సహించండి.

**వచ్చే వారము:**

ఈ లోకములో పాపము ఎలా ప్రవేశించిందో  తెలుసుకొనుటకు వచ్చేవారము తిరిగిరండి.

---

## ఆదాము జంతువులకు పేర్లు పెట్టుట (స్కిట్)

***ఈ పప్పెట్  స్కిట్ ద్వారా పిల్లలకు ఆదాము పరిచయము చేయబడును.***



**కావలసిన వస్తువులు:**

ఏదైనా ఒక జంతువు పప్పెట్  (ఉదా. : టెడ్డీ బేర్)



**పప్పెట్**  : నా పేరు ఎలా వచ్చింది?

**మీరు**  : మీ తల్లిదండ్రులు నీకు ఈ పేరు  పెట్టినారు.

**పప్పెట్**  : నవ్వుతు నాకు తెలుసు కాని నన్ను ________ (జంతువు పేరు) అని ఎందుకు పిలుస్తారు?

**నీవు**  : ఇది చాల మంచి ప్రశ్న.  బైబిలు ద్వారా చూపిస్తాను.

**పప్పెట్**  : 'భలే! నాకు బైబిలు అంటే చాలా ఇష్టం!'

ఆదికాండము 2:19-20  పిల్లలకు చదివి వినిపించండి.  వాక్యభాగము చదివిన తరువాత, పిల్లలకు జంతువును వివరించి, ఆదాము పేరు పెట్టిన  జంతువులలో అది ఏ జంతువో కనుగొనవలెనని చెప్పండి.  చేతి కదలికలను ఎక్కువగా ఉపయోగించండి. జంతువు పేరును చెప్పిన తరువాత మీతోకూడా పిల్లలు చేతికదలికల ద్వారా దానిని వివరించినట్లు చేయండి.

1) ఆదాము పొడువైన కాళ్ళూ మరియు పొడువైన మెడ కలిగిన జంతువును చూశాడు. ఈ జంతువు పెద్ద చెట్లు ఆకులను కూడా తినగలదు. ఆదాము ఈ జంతువుకు పెట్టిన పేరు......జిరాఫి.

2) తరువాత ఆదాము వెడల్పయిన చెవులు మరియు పొడవైన ముక్కు కలిగిన జంతువును చూశాడు. ఈ జంతువు యొక్క కాళ్ళు ఒక చెట్టు కాండముతో సమానంగా ఉంటాయి. ఆదాము ఈ జంతువుకు పెట్టిన పేరు......ఏనుగు.

3) మరియొక జంతువుకు క్యరెట్లు అంటే చాలా ఇష్టం దానికి పొడవైన చెవులుంటాయి మరియు దానికి తెల్లని తోక ఉంటుంది. ఈ జంతువు చెంగు చెంగున గెంతుతూ,చాలా వేగంగా పరుగెత్త గలదు. ఆదాము దానికి పెట్టిన పేరు......కుందేలు.

4) ఇంకొక జంతువుకు చాలా మెత్తని ఊలు ఉంటుంది. అవి బా....బా.... అంటుంది.  ఈ జంతువుకు పెట్టిన పేరు......గొఱ్ఱె

5) ఆదాము గంతులు వేసే జంతువును చూసాడు. దానికి పొడవాటి తోక ఉంటుంది, అది తన  పొట్ట దగ్గర ఉన్న సంచిలో పిల్లను మోస్తుంది. ఆదాము దానికి పెట్టిన పేరు..........కంగారు

6) ఆదాము పొలములో జీవించే ఒక జంతువును చూసాడు. దాని ఆహరము గడ్డి. అది అంబా.... అంటుంది.  దాని నుండి పాలు లభిస్తాయి.  ఆదాము దానికి పెట్టిన పేరు...........ఆవు

7) ఆదాము వీపుపైన పెద్ద గోపురాలున్న జంతువును చూసాడు.  ఈ జంతువు ఎడారిలో ఉంటుంది. అది చాలా రోజులు నీళ్ళు త్రాగకుండా ఉండగలదు. ఆదాము దానికి పేరు పెట్టెను  పేరు ............ఒంటె

ఈవిధముగా ఆదాము అన్ని జంతువులకు పేర్లు పెట్టాడు. ఎంత గొప్ప కార్యము!

ఒక పోస్టర్ బోర్డు తీసుకొని మీరు తరగతి గదిలో ఉపయోగించే నియమాలు నిర్ణయించి దానిపై వ్రాయండి. ప్రారంభములో పిల్లలు ఏవైతే ముఖ్యమైనవని నిర్ణయించుకున్నారో వాటిని వ్రాయండి. ఎక్కువ శాతం పిల్లలు చదువలేరు గాబట్టి నియమాలకు సంబంధించిన చిత్రాలు వాటి ప్రక్కన అతికించడానికి సహాయం చేయండి. ఈ విధంగా చేయడం వల్ల పిల్లలు చదవ లేకపోయినా ఆ నియమాలను గుర్తుంచుకోడానికి సహాయపడుతుంది.

దేవుడు కూడా మనము పాటించడానికి కొన్ని నియమాలను మనకిచ్చాడని పిల్లలకు చెప్పండి. ప్రజలందరూ దేవుని నియమాలు పాటించినట్లయితే ప్రపంచము ఒక సుందరమైన ప్రదేశమౌతుంది. దేవుని నియమాలు పాటించకపోవుట పాపము అనబడును.




*తరగతి నియమాలు ఈ విధంగా తయారు చేయ వచ్చు*



# 2.పాపము ప్రపంచములోనికి ప్రవేశించుట

**పాఠ్య ఉద్దేశ్యము:**

దేవుడు మనలను మనము కాపాడు కొనుటకు కొన్ని నీయమాలు ఇచ్చాడు. కాని మనుష్యులు దేవుని నియమాలును తిరస్కరించారు. అందువలన ఈ ప్రపంచములోనికి పాపము ప్రవేశించింది.

**పిల్లలు వచ్చునప్పుడు: (15 నిమి)**

పిల్లలందరూ కూడుకున్నప్పుడు వారు ఎద్దైన కట్టడానికి కావలసిన చెక్కముక్కలు ఇవ్వండి. వారు ఈ ఆటను ఆడేటప్పుడు ఒక నియమాన్ని పాటించాలని చేప్పండి అది ఎమిటంటే వాటిని క్రింద పడవేయకూడదు. వారు కట్టడము మొదలుపెట్టిన తరువాత మీరు వారి చుట్టూ నడిచి ఏమి కట్టుచున్నారో అడిగి తెలుసుకొని వారిని ప్రశంసించండి.

**గమనిక:** పై వస్తువులు మీకు అందుబాటులో లేనట్లయితే మీకు అనుకూలమైనవి ఉపయోగించండి. ఉదా: ఇటుకులు

తరగతి ప్రారంభించే సమయములో పిల్లలను మీచుట్టూ కుర్చుండబెట్టుకొని వారిని ఈ ప్రశ్నలు అడగండి:

1. క్రింద పడవేయకూడదు అనే నియమము మీకు ఎందుకు నీయమించాన
-నుకుంటున్నారు?
(గదిని మరియు పిల్లలను కాపాడడానికి)
2.ఎవరైన నియమాన్ని పాటించకుండా వాటిని పడవేసి ఉంటే ఎమి జరిగుండేది?
(అవి తగిలి ఎవరైన గాయపడవచ్చు, గదిలో ఎద్దైన విరిగిపోవచ్చు)
3.ఎవరైయిన నియమాన్ని పాటించట్లైతే వారికి ఏమవుతుంది?
(వారు శిక్షింపబడతారు, వారికి ఆటలో పాల్గొనడానికి అవకాశము ఇవ్వబడదు)

**ప్రారంభ ప్రార్థన మరియు స్తుతి ఆరాధన: (5 నిమి)**

**కంఠతవాక్యము: (7 నిమి)**

‘ఆదియందు దేవుడు భూమి ఆకాశములను సృజించెను‘ (ఆది 1:1)

పిల్లలకు దేవుడు భూమి ఆకాశము మరియు అనంత విశ్వమును సృష్టించాడని వివరించండి. చెడుతనము నుండి మనలను మనము కాపాడుకొనుటకు దేవుడు మనకు నియమాలను ఇచ్చాడని వివరించండి .

**బైబిలు కథ:**
పిల్లలకు కథ వివరించు సమయములో వారు మీచుట్టూ కూర్చునే ఏర్పాటు చేయండి మీరు ఆటలు ఆడుకునే సమయములో మీకొక నియమాన్ని ఇచ్చిన విధముగా దేవుడు కూడా మొదట ఆదాము హావ్వలు ఏదెను వనములో ఉన్నప్పుడు ఒక నియమము ఇచ్చాడు.

**వాక్య భాగము:** ఆదికాండము 3వ అధ్యయము

**చర్చించవలసిన ప్రశ్నలు:**
**1.**ఈ రోజు మనము కథలో ఏమి నేర్చుకున్నాము?
(ఏదేను తోట, ఆదాము హావ్వలు, దేవుడు వారికి ఇచ్చిన నీయమాన్ని అతిక్రమించుట మరయు వారికి కలిగిన శిక్ష)
**2.**దేవుడు ఆదాము హవ్వలను అన్ని వృక్షముల ఫలములను తినవచ్చు కానీ ఒక చెట్టు ఫలాన్ని తినవద్దు అని చెప్పాడు. అది ఏ వృక్షము?
(మంచి చెడులు జ్ఞానమిచ్చు వృక్షము)
**3.**ఈ ఆజ్ఞను దేవుడు ఎందుకు ఇచ్చాడు అని మీరు అనుకుంటున్నారు?
(చెడుతనము గురించి వారికి తెలియకుండా కాపాడుటకు)
**4.**మంచి చెడుల జ్ఞానమిచ్చు చెట్టు ఫలాలు తిన్నప్పుడు ఏమవుతుందని దేవుడు చెప్పాడు?
(వారు చనిపోతారు అని చెప్పాడు)
**5.**ఆదాము హవ్వలు దేవునికి అవిధేయులైనప్పుడు వారికి ఏమి సంభవించింది?
(దేవుడు వారిని ఆ అందమైన తోటనుండి వెలివేసాడు. జీవితము వారికి కష్టతరముగా మారింది మరియు ఇక నుండి ప్రజలందరూ చనిపోతారు)
**6.**తోటలోనికి ఆదాము హవ్వలు తిరిగి ప్రవేశించకుండా అక్కడ ఎవ్వరిని ఉంచాడు?
(దేవదూతను)



**7.**దేవుని నియమానికి అవిధేయత చూపుటకు ఉన్న మరొక పేరు ఏమి? (పాపము)

**వినోద సమయము: (10 నిమి)**
తరగతి గది నియమాలు (ఆక్టివిటి)

**ప్రత్యామ్నాయ వినోద సమయము: (10 నిమి)**
నియమాలు మనలను కాపాడుతాయి

**ముగింపు ప్రార్ధన / అల్పాహారం:**
దేవుని ప్రేమా కనికరము కొరకు మరియు మనలను కాపాడుకొనుటకు దేవుడు ఇచ్చిన నియమాల కొరకు కృతజ్ఞతతో ప్రార్ధించండి.

**వచ్చేవారము:**
మన ఆశ్చర్యకరమైన దేవుని గురించి తెలుసుకొనుటగు తిరిగి వచ్చేవారము రండి.

---

## తరగతిగది నియమాలు (ఆక్టివిటి)

***ఈ ఆక్టివిటి ద్వారా పిల్లలు, మనము నియమాలు పాటించినపుడు వారి తరగతి గది మరయు ఈ లోకమంతా ఒక సుందరమైన ప్రదేశముగా ఉంటుందని తెలుసుకుంటారు.***
**కావలసిన వస్తువులు:**
పోస్టర్ బోర్డు (చార్ట్)
వివిధ రకాల రంగుల మార్కర్లు
నియమాలకు సంబంధించిన చిత్రాలు, జిగురు
**సిద్దపాటు:**
తరగతి నియమాలకు సంబంధించి న చిత్రాలు తరగతిలో ముందుగానే సిద్దపరచి ఉంచండి.
**తరగతిలో చేయవలసినవి:**
తరగతి గది నియమాలు నిర్మించడంలో మీకు పిల్లలు సహకరించాలని వారికి వివరించండి. తరగతిలో పాటించదగిన నియమాలు పిల్లలు ఇచ్చే సలహల నుండి అడిగి తెలుసుకొండి. మీరు ఒక పేపరు, పెన్సిలు, సిద్దముగా ఉంచుకొని వారు చెప్పే సలహలను దాని పై వ్రాయండి. పిల్లలందరూ వారి సలహాలు చెప్పిన తరువాత

# 3. హేబేలు దేవుని సంతోషపరచుట

**పాఠ్య ఉద్దేశ్యము:**

శ్రేష్ఠమైనవి మనము దేవుని కిచ్చినపుడు ఆయన సంతోషిస్తాడని పిల్లలు ఈ పాఠము ద్వారా నేర్చుకుంటారు.

**పిల్లలు వచ్చునప్పుడు: (15 నిమి)**

పిల్లలందరూ కూడుకొన్నప్పుడు బల్లపై కమలా పండ్లు ఉంచండి, వాటిలో కొన్ని మంచివి, మరికొన్ని చూడటానికి మంచివిగా ఉండకపోయినా తినగలిగినవి ఉంచండి. పిల్లలు వాటిని గమనించి, రెండుభాగాలుగా విభజించుటకు సహాయం చేయండి. ఈ రెండు భాగాలలో ఒక భాగము మంచి పండ్లు కలిగినది, రెండవ భాగము చూడటానికి మంచిగాలేని పండ్లు కలిగి ఉండాలి. ఈ ప్రొజెక్ట్ ముగించినతరువాత వారిని మొదలగు ప్రశ్నలు అడగండి:

1.ఒక వేళ మీరు ఈ రెండు భాగాలలో ఒక భాగము దేవునికి ఇవ్వవలసి వచ్చినప్పుడు మీరు ఏ భాగమిస్తారు?

2.మీరు దేవునికి మంచిగా లేని పండ్లు ఇచ్చినా, దేవుడు సంతోషిస్తాడని అనుకుంటున్నారా?

3.దేవుడు కేవలము శ్రేష్ఠమైనదే కోరుకుంటాడని మీరు ఎందుకు అనుకుంటున్నారు?

**నోట్:**మీకు ఎక్కువగా లభించే పండ్లును ఉపయోగించవచ్చు. ఉదా: జామ,అరటి

**కంఠతవాక్యము:**

'ఆదియందు దేవుడు భూమి,ఆకాశములను సృజించెను' (ఆ.ది1:1)

పిల్లలకు, భూమి,ఆకాశము మరియు విశ్వమంతటిని దేవుడు సృష్టించాడని వివరించండి. చెడుతనము నుండి మనలను మనము కాపాడుకొనుటకు దేవుడు మనకు నియమాలను ఇచ్చాడు అని వివరించండి.

**బైబిలు కథ:**

పిల్లలకు కథ చెప్పేసమయములో వారు మీ చుట్టూ కూర్చునే ఏర్పాటు చేయండి. మీరు బైబిలు నుండి చదివే కథ ఇద్దరు సహోదరుల గురించి అని, వారి పేర్లు కయిను,హేబేలు అని తెల్పండి. దేవుడు వారి ఇద్దరిని ప్రేమించాడు, కాని కయీను



## నియమాలు మనలను కాపాడుతాయి (ఆక్టివిటి)

*ఈ ఆక్టివిటి ద్వారా పిల్లలు, తల్లిదండ్రుల యొక్క నియమాలు, దేవుని యొక్క నియమాలు సరక్షితముగా లేక క్షేమముగా ఉండుటకు రూపింపబడ్డాయని తెలుసుకుంటారు.*

**కావలసిన వస్తువులు:**

నియమాలకు సంబంధించిన చిత్రాలు

**సిద్ధపాటు:**

తరగతికి ముందు ఈ నాలుగు ఆక్టివిటి చిత్రలు సిద్ధముగా ఉంచండి.

**తరగతిలో మీరు చేయవలసినవి:**

ఒక్కొక్క పత్రాన్ని పిల్లలకు చూపిస్తూ దానిని వివరించి, నియమాలు ఆ చిత్రములోని వ్యక్తికి ఏ విధముగా సహాయపడతాయో వివరించండి.

ఉదా: మంచముపై గెంతుతూ ఉన్న పిల్లల చిత్రాన్ని చూపించండి. వారికి ఈ విధముగా చెప్పండి: ఈ పిల్లలు మంచముపై గెంతుతున్నారు. వాళ్ళ అమ్మా నాన్నలు మంచంపై గెంతకూడదని ఒక నియమము పెట్టారు. తల్లిదండ్రులు ఈ నియమాన్ని ఎందుకు పెట్టారని మీరనుకుంటున్నారు? పిల్లలు జవాబు ఇవ్వడానికి అవకాసాన్నివ్వండి. ఆ తరువాత పిల్లలు మంచం పై నుండి పడిపోయి గాయపడవచ్చు లేక మంచము విరిగిపోయి వారు క్రింద పడిపోవలసిన పరిస్థితిరావచ్చు అని వివరించచడి. చిత్రాలన్ని చూపించి, వాటిని వివరించిన తరువాత ఈ నియమాలు పాటించక పోవడం వలన ఏమి జరుగుతుందని ప్రశ్నించండి. దేవుడు మనము పాటించవలసిన నియమాలను మనకిచ్చాడని చెప్పండి. ఈ నియమాలు మనము సురక్షితముగా సంతోషముగా ఉండుటుకు రూపించబడ్డాయి దేవుని యొక్కనియమాలు పాఠించనందువలన మనము దేవునిని భాధపరచిన వారమవుతాము, మనము దేవుని నియమాలను విసర్జించినపుడు పాపము చేసిన వారమవుతాము.




Don't jump on the bed!



Don't play with fire!






Don't go in the street.



Hot, don't touch!

# నా శ్రేష్ఠమైనది ఇచ్చుట

*ఈ ఆక్టివిటి శ్రేష్ఠమైనవి ఇవ్వడము ఉత్తమమని తెలుపు తుంది.*

**కావలసిన వస్తువులు:**

ఏ,బి,సి, అక్షరాలతో వ్రాసిఉన్న మూడు పేపరు షీట్లు.

**సిద్ధపాటు:**

గదిలో ఏవైనా మూడు మూలలు ఎంచుకొని వాటికి ఎ, బి, సి , అని రాసిఉన్న షీట్లు గుర్తుగా ఉంచండి.

**మీరు చేయవలసింది:**

మీరు అనేక పరిస్తితులను చదివినప్పుడు వారు ఏదైనా ఒక వైపు పరుగెత్తి అంటే ఎ,బి లేక సి దగ్గర కూడుకొని వారి నిర్ణయాన్ని తెలపాలని వివరించండి. మీరు ఆటను మొదలు పెట్టక మునుపు ఒకటి లేక రెండు సార్లు ప్రయత్నించి చూడండి. ఆ తరువాత మొదలగు పరస్థతులను వాటి ఆప్షన్స్ చదివి వినిపించండి. ఒకవేళ పిల్లలు 'ఎ' సరియైన జవాబు అనుకంటే ఆవైపునకు వెళతారు, లేక 'బి'అనుకుంటే 'బి' వైపునకు వెళతారు, లేక 'సి' అనుకుంటే 'సి' వైపునకు వెళతారు. వారందరూ ఒకవైపుకు చేరుకున్న తరువాత సరి అయిన జవాబును మీరు వివరించి చెప్పండి.

1. నిద్రపోయే సమయము అయింది అని మీ తల్లి చెప్పినప్పుడు

    ఎ). ఇప్పుడు కాదు నేను బిజీ అంటారు.

    బి). నేరుగా మీ పడకగదికి వేళ్ళిపోతారు

    సి). ఎంచేయాలో తెలియదు.

2. మీరు ఆటవస్తువులతో /బొమ్మలతో ఆడుకున్న తరువాత

    ఎ). వాటిని అలాగే విడిచి పెట్టివేళ్ళిపోతారు

    బి). మీ అక్క లేదా అన్నను వాటిని మీకొరకు సర్దిపెట్టమని అడుగుతారు

    సి). మీరు వాటిని తిరిగి వాటి స్దానములో మంచిగా పెడతారు

3. మీరు మీ బంధువులను చూడడానికి వెళ్ళారు. అప్పుడు వారు పేట్టిన భోజనము మీకు నచ్చలేదు. మీరు,

    ఎ). ఏ ఫిర్యాదు లేకుండా అది ఎలా ఉన్నా తినేస్తారు.

    బి). కాలు తన్ని / విసురుగా ప్లేటు ప్రక్కకు తోసేస్తారు.

    సి). మీకు అది ఇష్టము లేదు అని చేప్పి వేరేది అడుగుతారు



చేసిన కార్యమును బట్టి అతడు దేవుని దృష్టియందు దయపొందలేదు. అయితే కయీను చేసిన తప్పు ఏమిటి? మనము దీనిగురించి చదివి తెలుసుకుందాము.

**వాక్యభాగము:** ఆదికాందము 4: 2-7

**చర్చించవలసిన ప్రశ్నలు:**

1.హేబేలు ఒక గొఱ్ఱల కాపరి అతడు గొఱ్ఱలను కాచేవాడు మరి కయిను ఏ పని చేసేవాడు? (కయీను భూమిని సేద్యపరిచేవాడు)

2.ఇద్దరు కూడా వారి అర్పణలు దేవునికి అర్పించారు. వీరిలో ఎవరు ప్రధమ ఫలములోని క్రొవ్విన పసువులను తెచ్చారు? (హేబేలు)

3.దేవుడు వారి ఇద్దరి అర్పణలు అంగీకరిచాడా? (లేదు)

4.హేబేలు మంచివాటిని దేవునికిచ్చాడు. మరి కయీను ఎలాంటి అర్పణలు ఇచ్చాడు? (మంచిగా లేని అర్పణలు ఇచ్చాడు)

5.దేవుడు అతని తమ్ముడు ఇచ్చిన అర్పణను అంగీకరించినప్పుడు కయీను ఏ విధముగా స్పందించాడు? (కయీను కోపించాడు)

**వినోదసమయము:**(10 నిమి)

దేవునికి నీ శ్రేష్ఠమైనది ఇవ్వు (కలరింగ్ పేజ్)

**ప్రత్యామ్నాయ వినోద సమయము: (10 నిమి)**

నా శ్రేష్ఠమైనది ఇచ్చుట (ఆక్టివిటి)


**ముగింపు ప్రార్థన / అల్పాహారం:**

దేవుని స్తుతిస్తూ , ప్రతి యీవి ఆయనదే నని కృతజ్ఞతాస్తుతులు చెల్లించండి. తరువాత చూడటానికి అంత మంచిగా లేని పండ్లు తీసుకొని, అవసరమైతే వాటిని కడిగి, తొక్క తీసి తినడానికి ఇవ్వండి. మంచి పండ్లు వారు తినకుండా ఇతరులు ఆనందించడానికి ఇస్తా మని చెప్పండి. వాటిని టీచర్స్ గాని లేక వారి తల్లిదండ్రులకు గాని ఇవ్వ వచ్చు.

**ముగింపు కార్యక్రమము:**

పిల్లలు వేళ్లేముందు 'ఇది దేవునికి ఇష్టమా?' ఆటను ఆడిం చవచ్చు.

## దేవునికి నీ శ్రేష్ఠమైనది ఇవ్వు (కలరింగ్ పేజ్)



**కావలసిన వస్తువులు:**

పిల్లలు రంగులు వేయడానికి రెండు కలరింగ్ పేజీలు

క్రేయాన్స్ లేకా రంగు పెన్సిల్స్ లేకా మార్కర్స్.

**మీరు చేయవలసినది:**


తరగతికి ముందు కలరింగ్ పేజీలు సిద్ధంగా ఉంచండి.

**పిల్లలు చేయవలసినది:**

మొదటిగా పిల్లలకు ఒక్కొక్కరికి రంగులు వేయడానికి ఒక పేజీ ఇవ్వండి. వీలైనంత త్వరగా రంగులు వేయాలని, సరిగావేయలేకపోయినా లేక గీతలు దాటినా సరే పరవాలేదు అని వివరించండి. వారికి రెండు నిమిషాలు కేటాయించి ముగింపు సమయములో కౌంటు డౌవును మొదలుపెట్టండి. తరువాత వారికి రెండవ పేజీ ఇచ్చి, సమయము తీసుకొని దానికి చక్కగా రంగులు వేయవలెనని వివరించండి. రంగులు వేయడం పూర్తి చేసిన తరువాత దేవుడు ఆ రెండింటిలో ఏ చిత్రమును ఎక్కవగా ఇష్టపడతారు? అని ప్రశ్నించండి. ఒక వేల దేవునికి ఆ రెండింటిలో ఒకటి ఇవ్వవలసి వచ్చినపుడు, వారు ఏది ఇవ్వడానికి ఇష్టపడతారు అని అడగండి. మనము ఎల్లప్పుడు పెర్ ఫెక్ట్ గా ఉండ లేము గాని దాని కొరకు మనము మన శక్తి కొలదీ ప్రయత్మించాలని దేవుడు కోరుచున్నాడు. అంతమాత్రమేకాకుండా మనము ఆయనను ఆరాధించి కొనియాడి ఆయన బిడ్డలుగా ఇతరులకు మాదిరిగా ఉండాలని దేవుడు కోరుచున్నాడు. పిల్లలు ఆ చిత్రాలను వారి ఇంటికి తీసుకొని వెళ్ళి కొన్ని రోజులు గోడపై అతికించి ఉంచవలేనని చేప్పండి. ఆ చిత్రాలను చూచి మనము శ్రేష్ఠమైనవి దేవునికిచ్చునప్పుడు ఆయన సంతోషిస్తాడని పిల్లలు జ్ఞాపకముచేసుకుంటారు



## కలరింగ్ పేజీ



**వినోద సమయము: (10 నిమి)**

నోవహు జంతువులను జతపరచుట (ఆట)

**ముగింపు ప్రార్థన / అల్పాహారము: (10 నిమి)**

దేవునికి ప్రేమ కనికరములకొరకు కృతజ్ఞతాస్తుతులు చెల్లిస్తూ ప్రార్థంచండి. జంతువుల ఆకారములో ఉన్న ఆహార పదార్థాలు వారికి అల్పాహారముగా ఇవ్వండి.

**ముగింపు కార్యక్రమము:**

వారు వెళ్ళేముందు నోవహు ఓడ కలరింగ్ పేజీలు పూర్తి చేయనివారిని, పూర్తి చేయుటకు సహాయం చేయండి.

**వచ్చేవారము:**

వచ్చేవారము నోవహు గురించి ఇంకా తెలుసుకొనుటకు మరియు దేవుడు అతనికి ఇచ్చిన పెద్ద పని గురించి తెలుసుకొనుటకు తిరిగి రండి.

---

## నోవహు మరియు జంతువుల( కథ)

**కావలసిన వస్తువులు**

చిన్న ప్లాస్టిక్ జంతువు బొమ్మలు

నోవహు అతని భార్య ముఖ చిత్రాలు

అనగనగా నోవహు అనే ముసలి తాత ఉండేవాడు. అతనికి చాలా......... పెద్ద......... గడ్డముండేది. అతనంటె దేవునికి చాలా ఇష్టం. చుట్టుప్రక్కల ఉన్నవారి అందరికంటే నోవహు మంచి వాడు. అతడు ఎప్పుడూ దేవునినే ఆరాధించేవాడు. ఒక రోజు దేవుడు అతనితో మాట్లాడుతూ, 'నోవహు నీకు తెలుసా, నీ చుట్టూ ఉన్నవారందరూ చాలా స్వార్థపరులుగా ఉన్నారు. వారికి ఇతరులతో ఎలా పంచుకోవాలో, బీదవారిని ఎలా చూడాలో కూడా తెలియదు. వారు ఎప్పుడూ వారి సొంత విషయాలుగురించే ఆలోచిస్తున్నారు. నీకు ఒకటి చెప్పాలని ఉంది. ఏంటో తెలుసా? నాకు ఈ ప్రజలు నచ్చలేదు. నాకు క్రొత్త ప్రజలు కావాలి కాబట్టి నేనీవిధముగా చేయబోతున్నను. నీవంటే నా కిష్టము గనుక నిన్ను ఒక క్రొత్త ప్రదేశానికి ఓడలో తీసుకొని వేళతాను. నేను నలబై పగల్లు, నలబై రాత్రులు, వర్షం కురిపిస్తాను. ఒక గొప్ప ప్రళయము తెప్పిస్తాను.



4. మీ స్నేహితుడు నీదగ్గరకు వచ్చి నీవు ఆడుతున్న ఆటవస్తువుతోనే ఆడుకోవాల నుకుంటున్నాడు. అప్పుడు

ఎ). ఆటవస్తువును మీదగ్గరే ఉంచుకుంటారు.

బి). మీతో పాటు మీ స్నేహితుని కూడా ఆడుకొమ్మని అడుగుతారు.

సి). మీ స్నేహితునికి ఆటవస్తువులు ఇచ్చేసి మీరు వెరేదానిని తీసుకుంటారు.

5.చర్చికి వేళ్ళే సమయమయింది కాని మీరు సిద్ధపడలేదు, మీరు,

ఎ). ఎవరు ఆలస్యమవకుండా త్వరగా సిద్దపడతారు.

బి).ఈ సారికి చర్చికి వేళ్ళనని తప్పించుకుంటారు.

సి). ఏంచేస్తారో తెలియదు.

6.వచ్చే ఆదివారము దేవునికి మీరు అర్పణలు ఇవ్వలనుకుంటున్నారు. అప్పుడు,

ఎ). మీ తల్లిదండ్రులను ఎమైన ఇవ్వమని అడుగుతారు.

బి). ఇంట్లో ఏమైన చిల్లర డబ్బులు దొరుకుతాయేమోనని వెదుకుతారు.

సి). మీరు కూడబెట్టిన దానిలో ఇస్తారు.

## ఇది దేవునికి ఇష్టమా?

మీరు చేయవలసినది:

పిల్లలదరూ ఒక గోడ దగ్గర వరుసగా నిలబడునట్లు సహయము చేయండి. మీరు ఒక్కొక్కరిని పేరు పేరు వరుసను పిలిచి, వారు చేరుకోవలసిన గురిని వివిధ రకాల అడుగుల ద్వారా చేరుకోవడానికి సహకరించండి.

ఉదా: మనము చేరుకోవలసిన గురి ఎదురుగా ఉన్న గోడ అనుకుందాం, పిల్లలు ఇది 'దేవునికి ఇష్టమా'? అని అడగాలి. వారు అలా అడిగిన తరువాత 'అవును ఇష్టమే' అని మీరు చెప్పాలి. అప్పుడు మీరు చెప్పిన అడుగు వారు తీసుకుంటారు ఒకవేళ వారు మరిచిపోతే, ఒక అవకాశాన్ని వదులుకోవలసి ఉంటుంది. పిల్లవాడు తప్పు అడుగు వేసినా, చీట్ చేసినా లేక క్రింద పడిపోయినా, వారు తిరిగి మొదటి స్థానానికి రావలసివస్తుంది. టీచర్ యొక్క ఉద్దేశము ఏమిటంటే, పిల్లలందరూ సమానంగా టీచర్ చెప్పిన అడుగుల ద్వారా ముందుకు వెళ్ళుట.

**వివిధ రకాల అడుగులు:**

క్రింద వివరించిన అడుగులలో నుండి 1, 2, 3 లేక అంత కన్న ఎక్కువ ఇవ్వవచ్చు.

మీరు అడుగులు కలుపవచ్చు కూడా .

బాలుడైన మోషే అడుగు (చాలా చిన్న అడుగు)

గొల్యాతు అడుగు (కాలును వీలైనంత దూరం ముందుకు చాపుట).

ఒంటె గంతు (చిన్నగా గెంతాలి)

సింహపు గంతు (పెద్దగా గెంతాలి)

గొఱ్ఱెల కాపరి అడుగు (చాలా చిన్న అడుగుపరి అడుగు (సాదారణ అడుగు)

**మీరు చెప్పవలసినది:**

పిల్లలు మరచిపోవటం , కింద పడిపోవటం లేదా చీటింగ్ చేయడం వంటివి చేయకూడదని నియమాలను పెట్టండి.

**ఉదాహరణ:**

టీచర్ : ఆనంద్, నీవు 2 ఒంటె గంతులు మరియు 1 బాలుడైన మోషే అడుగు తీసుకో.

ఆనంద్ : ఇది దేవునికిష్టమా?

టీచర్ : అవును ఇష్టమే.

ఈ విధముగా ఆనంద్ అడుగులు వేస్తాడు. తరువాత మీరు ఇంకొకరిని పిలువవచ్చు.



# 4. నొవహు దేవునికి లోబడుట

**పాఠ్య ఉద్దేశ్యము:**

ఈ పాఠము మగించిన తరువాత, పిల్లలు దేవునికి విధేయులై యుండుట ఎంత ముఖ్యమో తెలుసుకుంటారు.

**పిల్లలు వచ్చునప్పుడు:**

పిల్లలందరు వచ్చునప్పుడు 'నోవహు ఒడను కట్టుట' కలరింగ్ పేజీ, రంగులు వేయడానికి అందించండి.

**ప్రారంభ ప్రార్ధన మరియు స్తుతి ఆరాధన: (5 నిమి)**

**కంఠత వాక్యము:**

నోవహు, దేవునితో కూడా నడచిన వాడు. ఆది 6 : 9.

ఎవరు దేవునికి లోబడకపోయిన నోవహు దేవుని ప్రేమించి లోబడ్డాడు అని పిల్లలకు వివరించండి.

**బైబిల్ కథ:**

నోవహు దేవునికి ఏ విధముగా విదేయుడైయుండునో పిల్లలకు వివరించండి.

పిల్లలు, నేను చెప్పబోయే కథను జాగ్రత్తగా వినండి. కథ చెప్పిన తరువాత మిమ్మలను కొన్ని ఆశక్తికరమైన ప్రశ్నలు అడుగుతాను.

నోవహు మరియు జంతువులు (కథ)

**వాక్యభాగము:** ఆది 6 : 9-14

**చర్చించవలసిన ప్రశ్నలు:**


1.ఈ రోజు మన కథలో దవుని వెంబడించిన వ్య క్తి ఎవరు? (నోవహు)

2.దేవుడు నోవహును ఏమి కట్టమన్నాడు? (ఒక ఓడ)

3.ఓడ అనగానేమి? (చాలా పెద్ద పడవ)

4.దేవుడు నోవహును ఓడ ఎందుకు నిర్మించమన్నాడు? (దేవుడు భూమీ చుట్టూ మహా ప్రళయము పుట్టించనై యున్నాడు గనుకా నోవహును ఓడ నిర్మించమన్నాడు)

# నొవహు జంతువులు (ఆట)



**కావలసిన వస్తువులు:**

చాలారకాల మీడియం సైజు ప్లాస్టిక్ జంతువు బొమ్మలు. ఒక్కొక్కటి ఒక జంటగా ఉండాలి.

బొమ్మలన్ని సరిపోయే అంత పెద్ద డబ్బా. డబ్బా ఓడలా కనిపించేలాగునా తయారు చేయండి.

**మీరుచేయవలసింది:**

నోవహు ఓడను గురించి కథను చెబుతూ దేవుడు ఆ జంతువుల జంటలన్నింటిని తీసుకొనివచ్చే పనిని నోవహుకు ఏవిదముగా ఇచ్చాడో వివరించండి. పిల్లల కొరకు ఒక ఉత్సాహ భరితమైన ఆట ఉందని చెప్పండి. ఎలాగో జంతువులన్నీ కలిసిపోయాయని, వాటి

నంటిని జతలుగా చెసి తిరిగి ఓడలో పెట్టాలని చెప్పండి.

ఆ సమయములో కొన్ని జంతువులను నేలపై లేక బల్ల పై ఉంచండి. అప్పుడు పిల్లలను వాటి జంటలను కనుక్కోమని చెప్పండి. పిల్లలు దానిని పూర్తిచేసిని తరువాత నోవహు చేసిన పని కష్టమైనదా లేకా సులువైనదా అడగండి. జంతువులన్నింటిని చూసుకోవడము సరదాగా ఉండేదా? ఏది కష్టమైన పనియై ఉండవచ్చు? ఏది సులువైన పనియై ఉండవచ్చు?



కాని నిన్ను, నీ కుటుంబాన్ని మరయు అన్ని జంతువులను రక్షిస్తాను.'

నోవహు ఆశ్చర్యపడి, ఓడ అంటే ఏమిటి? అని అడిగాడు. అప్పుడు దేవుడు, 'అది ఒక పడవ లాంటిదే, కాని చాలా పెద్దది. నీవు దానిని చేయాలి (తరువాత లైను చదివేముందు పెద్ద పెద్ద అడుగులు వేస్తూ ఇటూ అటూ నడవాలి). అది చాలా విశాలంగా పొడువుగా ఉండాలి. (ఎగిరి పై కప్పువైపు మీ చేతులు చాపండి) మరియు ఇంత ఎత్తుగా ఉండాలి. దానిని ఒక ప్రత్యేకమైన చెక్కతో కూడా చేయాలి. ఈ పనిని నీవు ఇప్పుడే మొదలు పెట్టాలి' అని అన్నాడు.

నోవహు ఒకసారి ఆకాశాము వైపు తేరి చూచి తన భార్యతో ఈవిధముగా అన్నాడు, జంతువులకోసము ఆహారము, వస్త్రాలు, గడ్డిని సిద్దం చేయాలి. ఎందుకంటె దేవుడు చాలా చాలా రోజులు వర్షము కురిపిస్తాడు. చాలా గొప్ప ప్రళయము రాబోతుంది. ఇక ఆలస్యముచేయవద్దు. అతని భార్య నోవహుతో, కాని ఇంత పెద్ద ప్రళయంలో మనము ఎలా బ్రతుకుతాము? అని అడిగింది. పరవాలేదు, మన కుటుంబము కొరకు జంతువుల కొరకు ఒక ఓడ నిర్మిస్తాను మనమందరము అందులో సురక్షితముగా ఉంటాము. కాబట్టి త్వరపడి అన్నిటినీ సిద్దపరుచు, అన్నాడు నోవహు. నోవహు భార్య, ఓడ అంటే ఏమిటి? అని అడిగింది. అది పూర్తియిన తరువాత నీకు తెలుస్తుందిలే అన్నాడు నోవహు. ఈ విధముగా నోవహు ఓడను నిర్మంచాడు. అది చాలా విశాళంగా, పొడుగ్గా, ఎత్తుగా ఉంది. దానికి చాలా కిటికీలున్నాయి కాని ఒకే పెద్ద తలుపు ఉంది. చుట్టుప్రక్కలున్న వారు అందరూ నోవహును చూచి నవ్వారు. ఇతను చేస్తూన్న ఈ వెర్రి పని ఎంటి అని అందరూ ఒకరితో ఒకరు చెప్పుకున్నారు. చూడడానికి చాలా పెద్దగా, పడవలా ఉందిగాని ఎక్కడా నదులుగాని సముద్రాలు గాని లేవే అనుకున్నారు. ఇలా నవ్వుతూ ఉండిపోయారు. చివరిగా నోవహు ఓడను నిర్మించాడు. అదిచేసిన వెంటనే మేఘాలు సూర్యుని కప్పివేయడం ప్రారంభమైనాయి. నోవహు మరలా దేవుని స్వరము విన్నాడు. నోవహు ఇక వేళ్ళే సమయమైంది అని అన్నాడు.

తరువాత నోవహు జంతువులన్నింటిని పోగుచేసాడు. రెండు కుక్కలు, రెండు పిల్లులు రెండు సింహాలు ఇంకా రెండు ఎలుకలు, రెండు పులులను, రెండు ఎలుగుబంటులను కంటికి కనిపించిన ప్రతి జంతువును పోగుచేసాడు. వాటిలో కొన్ని నేరుగా ఓడలోనికి వెళ్ళిపోయాయి ఇంకొన్నింటిని మాత్రము మాయచెసి తీసుకొని రావలసివచ్చింది. అందరూ లోపలికి వెళ్ళిన తరువాత, దేవుడు ద్వారాన్ని మూసాడు.

ఓడ లోపల ఉన్న నోవహు కుటుంబము, ఆకాశము ఎలా చీకటి అవుతుందో చూసారు. ఒక చుక్క, రెండు చుక్కలు, మూడు చుక్కలు తరువాత ఒకటి, ఇంకొకటి, ఈ విదముగా అవి త్వర త్వరగా, పెద్దగా, గట్టిగా, వినబడ్డాయి. కొన్ని నిమిషాల తరువాత అది పెద్ద తుఫానుగా మారింది. ఆరిన నేలంతా నీటితో తడిసిపోయింది. అది ఆగకుండా కురిసింది. ఇలా రెండు రోజులు వర్షము కురిసిన తరువాత, ఓడ నీటిపై తేలడంమొదలు పెట్టింది. ఇంకా వర్షంకురుస్తూనే ఉంది. అతి త్వరలోనే ఓడ, ఒక పెద్ద మహా సముద్రం మధ్యలోనికి వచ్చేసింది. వర్షం ఇంకా ఇంకా కురుస్తూనే ఉంది.  అది నలబై పగళ్ళు నలబై రాత్రులు కురిసింది ఇది అంతా దేవుడు చెప్పిన విధంగానే అయింది.


ఆ తరువాత హఠాత్తగా అది ఆగాపోయింది. సూర్యుడు ప్రకాశించసాగాడు. అప్పుడు నోవహు ఒక కాకిని ఆరిన నేలను కనుగొనుటకు  బైటికి పంపించాడు, కాని అది తిరిగి వెనుకకు రాలేదు.  అతడు కొన్ని రోజులు ఆగి ఒక పావురాన్ని బయటకు పంపిచాడు. కాని దాని అరికాలు నిలుపుటకు ఆరిన నేల లేనందున అది వెనుకకు వచ్చేసింది. తరువాత అతడు మరలా పావురాన్ని బయటకు పంపించాడు. ఈ సారి అది అతని దగ్గరకు ఒక ఆకును తీసుకొని వచ్చింది.

భలే నిజంగానే తుఫాను ఆగిపోయినట్లుంది. ఇక మనము బైటికి క్షేమముగా వేళ్ళవచ్చు, అని నోవహు సంతోషముగా అరిచాడు. జంతువులు కూడా ఈస్డలాన్ని కంపు కొట్టిస్తున్నాయి, అని నోవహు కుమారులలో ఒకడు అన్నాడు.  అయితే సరే వాటన్నింటిని బయటకు పంపించెద్దాము. నోవహు, అతని కుటుంబము మరియు జంతువులు ఓడలోనండి బయటకు ఆరిన నేల మీదకు నడిచారు.  చుట్టు ప్రక్కల్లో వారు తప్ప మరి ఎవరూ లేరు.  అప్పుడు నోవహు అయితే  ఇదన్న మాట, దేవుడు మనకొక క్రొత్త పరివారాన్ని ఇస్తానని చెప్పాడని తెలుసుకున్నాడు. అతను చేయడానికి చాలా పనుండింది. ‘సరె ఇక మనము మొదలు పెట్టడము మంచిది‘ అని నోవహు భార్య అన్నది.  అవును కాని మనము మొట్టమొదట చయవలసిన పని ఇంకొకటి ఉంది. మనలను ప్రళయమునుండి కాపాడినందుకు దేవునికి మనము చాలా కృతజ్ఞులమని చూపించుటకు ఒక అర్పణనివ్వాలి అని నోవహు అన్నాడు.  నోవహు అర్పించిన అర్పణ దేవునికి  చాలా ప్రీతి పాత్రంగా ఉండింది.



**Noah did everything just as God commanded him.**

**Genesis 6:22**



మాత్రమేకాకుండా మనము ఆయనకు ఇష్టులమై ఉంటాము ప్రళయమునుండి తప్పించుకోవడానికి జంతువులు ఏ విధంగానైతే నోవహును వెంబడించాయో అదేవిధంగా మనము ఆయనను వెంబడించి మరియు ఆయన యందు నమ్మిక యుంచినయడల ఆయన మనలను కాపాడుతాడు.

## నోవహు ఓడను కట్టుట (ఆక్టివిటి)

**కావలసిన వస్తువులు:**

ఓడ చిత్రము, జంతువుల చిత్రాలు, చార్టు, దారం, క్రేయాన్స్ లేక కలర్ పెన్సిల్స్ పంచ్ (punching machine)

**సిద్దపాటు:** తరగతి ముందు ఓడ చిత్రము, జంతువుల చిత్రాలు సిద్దముగా ఉంచండి. ఓడ బొమ్మ కత్తిరించండి. ఓడకు ఉన్న తలుపులు మూసుకొని, తెరుసుకునె లాగునా చుక్కలతోఉన్న గీతలను కత్తిరించండి. తలుపుకు పైనఉన్న రెండు నల్లటి చుక్కలలో పంచింగ్ మిషన్ తో పంచ్ చేయండి (లేక రంధ్రం చేయండి). ఓడను గమ్ తో ఒక చార్ట్ పెపర్ కు అతికించండి. (అతికించేటప్పుడు తలుపు మూసి అతికించవద్దు) జంతువుల బొమ్మలు కత్తిరించి ఉంచుకొండి. రెండు దారాలు ఏడు నుండి ఎనమిది ఇంచుల పొడుగు కత్తిరించండి. తరగతిలో ఉన్న ప్రతి ఒక్కరికి లభించేలాగునా సరిపోయినన్ని సిద్దపరుచుకొండి.

**పిల్లలు చేయవలసింది:**

మీరు కత్తిరించి ఉంచిన జంతువు బొమ్మలు వారు తీసుకొని తలుపు దగ్గర అతికించాలి. తరువాత వారు చేయవలసింది, దారం తీసుకొని తలుపుకు ఉన్న రంధ్రములోనికిపెట్టాలి. దారముకు ఒక చివర తలుపుకు టేపుతో అతికించండి. దారంకు ఇంకొక చివర తలుపుకు కొంచెము ప్రక్కకు టేపుతో అతికించండి. తలుపుకు ఇంకొక వైపు కూడా ఇదే విధంగా అతికించండి. అ తరువాత పిల్లలతో ఓడకు మరియు ఓడ ప్రక్కలొ రంగులు వేయించండి.

**మీరు చెప్పవలసింది:**

వారు ఓడను తయారు చేస్తున్నప్పుడు, వారు కూడా ఆ ఓడలో అన్ని జంతువులతో పాటు ఉండియుంటే ఎలాగుండేదో అడగండి. వారు ఏలాంటి శబ్ధాలు వినేవారో, జంతువులు ఎలాంటి ఆహారము తినేవో అడగండి.



# 5.నోవహు కున్న పెద్ద పని

**పాఠ్య ఉద్దేశ్యము:**

పాఠము ముగించిన తరువాత, పిల్లలు దేవుని మాట విని మరియు ఆయనకు లోబడి యుండుట ఎంత ముఖ్యమో తెలుసుకుంటారు. దేవుడు మన అందరికి కూడ ఒక్కొక్క పనిని నియమించాడని తెలుసుకుంటారు.

**పిల్లలు వచ్చునప్పుడు: (15 నిమి)**

పిల్లలు అదంరూ వచ్చినప్పుడు నోవహు ఓడ కలరింగ్ పేజీలు రంగులు వేయడానికి ఇవ్వండి.

**ప్రారంభ ప్రార్థన మరియు స్తుతి ఆరాధన: (5 నిమి)**

**కంఠత వాఖ్యము:**

నోవహు దేవునితో కూడా నడిచిన వాడు. (ఆది 6:9) నోవహు దేవుని ప్రేమించి ఆయనకు లోబడి ఓడను కట్టాడని పిల్లలుకు వివరించండి.

**బైబిల్ కథ:**

దేవుడు నోవహుకిచ్చిన గొప్ప పని గురుంచి వివరించుచుండగా జాగ్రత్తగా వినండి

**వాఖ్యభాగము:** (ఆది 6:13-22)

**చర్చించవలసిన ప్రశ్నలు:**

1.ఈ రోజు కథలోని దేవుడు నోవహును ఏమి నిర్మించమన్నాడు? (ఓడ)
2.ఓడ లోపల ఏమి ఉంచమని దేవుడు నోవహుతో చెప్పాడు? (జంతువులను)
3.ఓడలో ఎమైన కిటికీలు ఉన్నాయా? (ఉన్నాయి)
4.ఓడకు ఎన్ని అంతస్తులు కలవు? (మూడు)
5.ఓడలోనికి నోవహు, జంతువులు మరియు అతని కుటుంబము మాత్రమే కాకుండా మరి ఏమి తీసుకొని వెళ్ళాడు? (ఆహారము)
6.ఓడ నిర్మంచడము పెద్ద పనేనా ? (అవును ఎందుకంటె అది చాలా పెద్ద పడవ)

వినోద సమయం: (15 నిమి)

'నోవహు అన్నాడు'(ఆక్టివిటి)

**ప్రత్యామ్నాయ వినోద సమయం: (20 నిమి)**

నోవహు ఓడను కట్టుట(ఆక్టివిటి)

**ముగింపు ప్రార్థన / అల్పాహారము: (10 నిమి)**

దేవుని ప్రేమ కనికరము కొరకు కృతజ్ఞతాస్తుతులు చెల్లిస్తూ ప్రార్థన ప్రారంభించండి ఆ తరువాత జంతు ఆకారములో ఉండే ఆహారపదార్ధాలు అల్పాహారముగా ఇవ్వండి.

**ముగింపు కార్యక్రమము:**

వారు వెళ్ళుముందు పూర్తి చేయని కలరింగ్ పేజీలు పూర్తి చేసి వెళ్ళునట్లు చేయండి.

**వచ్చే వారము:**

వచ్చేవారము గొప్పజల ప్రళయము గురించి నేర్చుకొనుటకు తిరిగి రమ్మని చెప్పండి.

---

## 'నోవహు అన్నాడు'(ఆక్టివిటి)



మీరు చేయవలసినది:

మొదటిగా పిల్లలందరిని మూడు టీములుగా విభజించండి. ఒక టీమ్ పిల్లలందరూ కుక్కలాగా, రెండవ టీమ్ పిల్లలందరూ పిల్లులాగా, మూడవ టీమ్ పిల్లలందరూ బాతులులాగా నీయ మిం చండి. పిల్లలు ఈ ఆటను సులభంగా ఆడగలరు.

నీయమించిన టీమును వారి వారి పేర్ల ప్రకారము జంతువులా ప్రవర్తంచాలని తెలపండి. కుక్క వలె నటించే పిల్లలు బౌ...బౌ మని మొరుగుతు అడుకుంటున్నట్లు చేయాలి. (చేతులు కొంచెం పైకెత్తి, మీ అర చేతులు నేలవైపు ఉంచి ఆహారంకొరకు ఆడు తున్నట్లుచేయాలి). పిల్లులు వలే నటించేవారు మియం... మియం...అంటూ తమ చేతులు నాకుతు న్నట్లు చేయాలి. బాతుల్లాగా నటించేవారు క్వాక్...క్వాక్...అంటూ అరచేతులు భుజలకు సమానంగా ఉంచి గాలిలో విసరాలి.



అప్పడు ఈ క్రింది సూచనలు వారికి తెల్పండి.

మీరు 'నోవహు అన్నాడు' అనే వాక్యముతో సూచన మొదలు పెట్టినప్పుడు.

| | |
|---|---|
| నోవహు అన్నాడు 'బౌ...బౌ' | అందరు 'బౌ...బౌ' **అనాలి** |
| నోవహు అన్నాడు 'మియాం...' | అందరు 'మియాం...' అనాలి |
| నోవహు అన్నాడు 'క్వాక్..క్వాక్' | అందరు 'క్వాక్..క్వాక్' అనాలి |
| నోవహు అన్నాడు 'అడుగు' | అందరు చేయాలి |
| నోవహు అన్నాడు 'నాకు' | అందరు చేయాలి |
| నోవహు అన్నాడు 'విసరు' | అందరు చేయాలి |
| నోవహు అన్నాడు 'ఆగు' | అందరు చేయాలి |

మీరు 'నోవహు అన్నడు', అనే వాఖ్యముతో మొదలు పెట్టకుండా సూచన ఇచ్చినపుడు.

| | |
|---|---|
| 'బౌ...బౌ' | కుక్కలు మాత్రమే అనాలి |
| 'మియాం...' | పిల్లులుమాత్రమే అనాలికుక్కలు |
| 'క్వాక్..క్వాక్' | బాతులుమాత్రమే అనాలి |
| 'అడుగు' | కుక్కలు మాత్రమే చేయాలి |
| 'నాకు' | పిల్లులుమాత్రమే చేయాలి |
| 'విసరు' | బాతులుమాత్రమే చేయాలి |
| 'ఆగు' | ఆగిపోకుండా ఎవరుచేస్తున్న పని వారు కొనసాగించాలి. |

నియమాన్ని తప్పిన వాడు ఆటల్లో పాల్గొనడు. ఏ టీములో అయితే చివరివరకు పిల్లలు నిలుస్తారో ఆ టీమువారు గెలిచినట్లు. పెద్దపిల్లలను ఆడించేటప్పుడు రెండు మూడు సూచనలము కలుపవచ్చు. (నోవహు అన్నడు బౌ...బౌ...విసరు అందరూ రెండింటిని చేయాలి). (నోవహు అన్నడు 'నాకు', 'క్వాక్..క్వాక్', అందరూ రెండింటిని చేయాలి). ఎవరైతే సరిగా చేయలేకపోతారో వారు ప్రక్కకు వెళ్ళి కూర్చోవాలి. ఏ టిమ్ చివరిగా మిగిలిపోతారో, ఆ టీమ్ గెలుస్తుంది. ఇంకా సమయముంటే ఇంతకు ముందు ఉన్న టీ ములను తారు మారు చేసి మళ్ళీ ఆడవచ్చు.

**మీరు చెప్పవలసింది:**

మనము ఏది చేసినా దేవుని వేంబడించువారమై యుండాలని ఈ ఆట ద్వారా నేర్చుకున్నాము. మనము దేవుని వెంబడించినప్పుడు, మనకు ఆనందము

4. వర్షము ఆగిపోయినప్పుడు నోవహు బయటకు ఏయే పక్షులను పంపించాడు? (కాకి, నల్లని  పావురము)

5. మొదటిసారి పావురము బయటకు పంపించినపుడు, ఆరిన నేల లేనందున అది తిరిగి ఓడ దగ్గరకు వచ్చేసింది. నోవహు ఇంకా ఏడు దినములు చూసి దానిని తిరిగి పంపించినప్పుడు అది ఏమి తీసుకొని వచ్చింది? (త్రుంచబడిన ఒలీవ చెట్టు ఆకు)

6. నీళ్ళు ఇంకిపోయి నేల ఆరినప్పుడు నోవహు ఎమి చేసాడు? (జంతువులన్నింటిని ఓడలో నుండి బయటకు పంపించాడు)

7. దేవుడు ఇక మీదట ఇలాంటి ప్రళయమును రానివ్వనని ప్రమాణము చేసాడు? మనకు గుర్తుగా దేవుడు ఆకాశములో ఏమి పెట్టాడు? (ధనస్సు)

**వినోద సమయము: (10 నిమి)**

దేవుని ధనస్సు (క్రాఫ్ట్)

**ప్రత్యామ్నాయ వినోద సమయము: (10 నిమి)**

ధనస్సు రంగులు (ఆట)

**మరో ప్రత్యామ్నాయ వినోద సమయము: (10 నిమి)**

ఎగిరే పావురము (ఆట)

**ముగింపు ప్రార్థన / అల్పాహారం: (10 నిమి)**

దేవుని ప్రేమ కనికరము కొరకు కృతజ్ఞతాస్తుతులు చెల్లిస్తూ ప్ప్రార్థన ప్రారంభించండి. ఆ తరువాత జంతువుల ఆకారములో ఉండే ఆహారపదార్ధాలు అల్పాహారముగా ఇవ్వండి.


**ముగింపు కార్యక్రమము:**

పిల్లలు  ఆడుకోవడానికి ఓడ బొమ్మ లేక కాగితముతో చెసిన పడవలు  ఉంచండి. పూర్తి చేయని కలరింగ్ పేజీలు,  క్రాఫ్ట్‌లు పూర్తి చేసి వెళ్ళునట్లు చేయండి.


**వచ్చే వారము:**

వచ్చేవారము మరియొక ఆశక్తికరమైన కథను నేర్చుకొనుటకు తిరిగి రమ్మని చెప్పండి.











# 6. గొప్ప ప్రళయం

**పాఠ్య ఉద్దేశ్యము:**

ఈ పాటము ద్వారా పిల్లలు ఒక గొప్ప ప్రళయము గురించి తెలుసుకుంటారు. మరయు దేవుడు నోవహును అతని కుటుంబమును జంతువులను ఏవిదముగా కాపాడినాడో తెలుసుకుంటారు.

**పిల్లలు వచ్చునప్పుడు:**

పిల్లలు వచ్చినప్పుడు వారు ఆడుకోవడానికి ఓడ బొమ్మ లేక కాగితముతో చెసిన పడవలు ఉంచండి.

**ప్రారంభ ప్రార్థన మరియు స్తుతి ఆరాధన: (5 నిమి)**

**కంఠత వాక్యము:**

నోవహు దేవునితో కూడానడిచినవాడు (ఆది:6:9) నోవహు దేవుని ప్రేమించి, లోబడ్డాడు కనుక దేవుడు నోవహు అతని కుటుంబమును కాపాడాడని వివరించండి.

**బైబిల్ కథ:**

ఒక గొప్ప ప్రళయము నుండి దేవుడు నోవహును అతని కుటుంబమును, జంతువులను ఏ విధముగా కాపాడాడో ఈ రోజు నేను చేప్పే కథ ద్వారా తెలుసుకుందాం. అందరూ జాగ్రత్తగా వినాలని కోరుతున్నాను.

**వాక్యభాగము:** ఆదికాండము-7:12-20, 8:1-19, 9: 8-17

**చర్చించవలసిన ప్రశ్నలు:**

1.ఈ రోజు మనము నేర్చుకున్న కథలో వర్షము ఎన్ని రోజులు కురిసింది? (నలభై పగళ్ళు మరయు నలభై రాత్రులు)

2.నోవహు అతని కుటుంబము మరియు అన్ని జంతువులు ఓడలోనికి వచ్చినప్పుడు, ఓడ తలుపు ఎవరు మూసారు? (దేవుడు)

3.వరద నీరు ఎంత పైకి చేరాయి? పర్వతాలు కూడా మునిగాయా? (అవును, చాలా ఎత్తుకు చేరుకున్నాయి. పర్వతాలు కూడా మునిగిపోయాయి.)

# 7. బాలుడైన మోషే

**పాఠ్య ఉద్దేశ్యము:**

ఈ పాఠము పూర్తయిన తరువాత పిల్లలు దేవుడు మనలను కాపాడుతాడని, ప్రతీ ఒక్కరి జీవితాల యెడల ఆయన ఒక ఉద్దేశము కలిగి ఉన్నాడని నేర్చుకుంటారు.

**పిల్లలు వచ్చునప్పుడు:**

రక్షణకు సాదృస్యముగా ఉండే సైనికులు, పోలీసు కార్లు, అగ్నిమాపక ట్రక్కులు, సూపర్ హీరోలు, మొదలగు ఆటవస్తువులు ఉంచండి. పిల్లలు వచ్చిప్పుడు వాటితో ఆడుకోవడానికి కొంచెము సమయము ఇవ్వండి. అందరూ వచ్చేసాక ఆటవస్తువులన్నింటినిలో ఉన్న ఒక సామాన్య లక్షణం ఏమిటని అడగండి. ఒకే విధముగా కాకపోయినా ఏదో ఒక విదముగా ఆటవస్తువులన్ని ఒక రక్షణను సూసిస్తున్నాయని పిల్లలకు చెప్పండి. ఈరోజు మనము దేవుడు కాపాడిన ఒక చిన్నబాలుని గురించి కథను విందాం.

**ప్రారంభ ప్రార్ధన మరియు స్తుతి ఆరాధన: (5 నిమి)**

**కంఠత వాక్యము:**

'యెహోవా వలనే నాకు సహాయము కలుగును. ఆయన భూమ్యకాశములను సృజించినవాడు' (కీర్తనలు:121:2)

మనము జన్మించక మునుపే దేవునికి మనగురించిన ఉద్దేశము తెలుసు. మనము దేవుని యందు నమ్మిక యుంచి ఆయనను వేడుకొన్నప్పుడు, మనము ఊహించని విదముగా దేవుడు మనకు సహాయము చేస్తాడు.

**బైబిల్ కథ:**

దేవుడు పసి భాలుడైన మోషేను రక్షించుట.

**వాక్య భాగము:** నిర్గమకాండము 2 :1-10

**చర్చించవలసిన ప్రశ్నలు:**

1.మోషేతల్లి అతనిని ఎంత కాలము దాచియుంచింది? (అతని జీవితకాలములోని మొదట మూడు నెలలు)



## దేవుని ధనస్సు (క్రాఫ్ట్)



**కావలసిన వస్తువులు:**

పేపర్ ప్లేట్స్

క్రేయాన్స్ లేక కలర్ పెన్సిల్స్

**సిద్ధపాటు:**

పేపర్ ప్లేట్స్ అర్ధగోళాకారంలో(ధనస్సులాగా) కత్తిరించి వాటిలో నల్లరంగు పెన్సిల్ తో 'దేవుడు వాగ్దానాలు నెరవేర్చును' అని వ్రాయండి. ప్రతీ విద్యార్ధికి ఒకటి చొప్పున చేయండి.

**పిల్లలు చేయవలసింది:**

పిల్లలు అర్ధగోళాకారంలో ఉన్న పేపర్ ప్లేట్స్ తీసుకొని వాటికి రంగులు వేయవలెను. ఒక్క సారి ఒక రంగు తీసుకొని దాని ఆకారము చొప్పున రంగు వేయాలి. వారు ధనస్సులోని అన్ని రంగులు వేయాలి. రంగులు వేయడం పూర్త చేసిన తరువాత వారు వాటిని ఇంటికి తీసుకొని వెళ్ళి ఫ్రిజ్కి గాని, గోడకి గాని అతికించమని చేప్పాలి. వారు దానిని ప్రతిదినం చూసి 'దేవుడు వాగ్దానాలు నెరవేర్చును' అని జ్ఞాపకము చేసుకుంటారు.

**మీరు చెప్పవలసింది:**

వారు రంగులు వెయుచుండగా మీరు ఈ ప్రశ్నలు అడగండి.

1.మీరెప్పుడైనా ఆకాశములో ధనస్సు చూసారా?

2.మీరు మొదటి సారి ధనస్సు చూసినది గుర్తుందా?

3.నోవహు మొట్ట మొదటి సారి ఆకాశములో ధనస్సు చూసినప్పుడు ఏ విధముగా స్పందించి ఉంటాడు?

## ధనస్సు రంగులు ( ఆట)



**కావలసిన వస్తువులు:**

కుర్చీలు

**సిద్ధపాటు:**

కుర్చీలను గుండ్రంగా అమర్చండి. ఆటలో పల్గొనే పిల్లల సంఖ్య కన్నా ఒక కుర్చీ తక్కువ ఉండాలి.

**మీరు చేయవలసింది:**

ఒక విద్యార్థి మధ్యలో నిలువబడి ఆటను ప్రారంబించాలి, మిగిలిన వారు కుర్చీలో కూర్చోవాలి. మధ్య నిలుచున్న విద్యార్థి ఈ విధముగా చెప్పాలి: 'నేనొక ధనస్సు చూసాను, దానిలో ________ రంగు చూసాను'. ఈ విధముగా నిలుచున్న విద్యర్థి ధనస్సులోని ఏదైన ఒక రంగు చెప్పాలి. ఉదహరణకు ఆకు పచ్చరంగు అనుకుందాము. కూర్చున్న వారిలో ఆకు పచ్చరంగు ఉన్నవారు లెచినిలువబడాలి. నిలువబడిన వెంటనే మధ్యలో నలుచున్న విధ్యర్థితో సహా కూర్చున్న వారందరూ వేరొక కుర్చీలోకి మారిపోవాలి. ఎవరికైతే కుర్చీ దొరకదో వారు వెళ్ళి మధ్యలో నిలువబడి పైన చేప్పిన విధముగా రకరకాలు రంగులు చెబుతూ ఆటలు కొనసాగించాలి. ఈవిధముగా ప్రతీ ఒక్కరికీ మధ్య నిలువబడే అవకాశము దొరికే వరకు ఆటను కొనసాగించవచ్చ.

**మీరు చెప్పవలసింది:**

చాలాకాలము క్రితం నోవహు అతని భార్య, కుమారులు, వారి భార్యలు నివసించే వారు. లోకమంతా పాపముతో నిండికొని వున్నప్పుడు దేవుడు నోవహును ఓడ నిర్మించమన్నాడు. దేవుడు భూమి చుట్టు గొప్ప ప్రళయము పుట్టించనైయున్నాడు. నోవహు కట్టిన ఓడ చాలా పెద్దది. అందరూ వచ్చి కూర్చోడానికి అందులో చాలా స్దలము ఉంది. కాని ఎవరూ కూడా దేవుని ప్రళయము పుట్టించనైయున్నాడని నమ్మలేదు నోవహు కుటుంబము మాత్రమే నమ్మారు. ఈవిధంగా నోవహు కుటుంబము మరియు జంతువులు మాత్రమే రక్షించబడ్డారు. నోవహు ఓడలో ఉన్నవిధంగా మనకూ కూడా పరలోకవములోచాలా స్థలవము ఉంది. మనవము అక్కడ స్థలవము కొరకు ప్రయాసపడనక్కరలేదు. యేసు పరలోకము గూర్చి మట్లాడాతూ ఈ విధముగా అన్నాడు, నా తండ్రి ఇంట అనేక నివాసములు కలవు, లేని యెడల మీతో చెప్పుదును, మీకు



స్థలము సిద్ధపరచ వెళ్ళుచున్నాను( యోహాను14:2 ) అంతే కాదు పరలోకములో అందమైన రంగులు కూడా ఉంటాయని కచ్చితంగా చెప్పవచ్చు! మీరేమంటారు?

## ఎగిరే పావురము

*తరగతి గదిలో పిల్లలందరూ ఎగురుతూ ఆడే ఒక నాటకీయమైన ఆట.*



**కావలసిన వస్తువులు:**

ఆకులతో ఉన్న చిన్న కొమ్మ

**మీరు చేయవలసింది:**

నోవహు ఏ విధముగా అయితే పావురాన్ని ఆరిన నేలను కనుకొనుటకు పంపించాడో, అదే విధముగా పిల్లలు కూడా పావురములా నటించునట్లు చేయండి.

**మీరు చెప్పవలసింది:**

పిల్లలకు ఆకులతో ఉన్న చిన్న కొమ్మలను చూపించి, ఆరిన నేలకోసం నోవహు బైటికి పావురాన్ని పంపించి న విధముగా పిల్లలు నటించాలని చెప్పండి. అరచెతులను భుజాలదగ్గరకు వంచీ, రెక్కలు ఆడిస్తున్నట్లు వారి చేతులు ఊపాలని చెప్పండి. మొట్ట మొదటి సారి కొమ్మలను కనుగొనడానికి కష్టముగా ఉన్న స్థలములో దాచి పెట్టండి. మీరు దానిని దాచిపెట్టే సమయంలో పిల్లలందరూ కల్లు మూసుకొని ఉండాలని చెప్పండి. దాచిపెట్టిన తరువాత పిల్లలును కల్లు తెరవమని చెప్పి, నోవహు తలుపు తెరుస్తున్నాడు, ఒక పావురాని బయటకు ఆరిన నేలకోసం గుర్తుగా ఏదైన తెమ్మని పంపించాడు. మరి వారీ కొమ్మ ఎక్కడ ఉందో కనుక్కోగలరా? అని అడగండి.

కొన్ని నిమిషాలు వారు గది అంతా ఎగురుతూ వెతికిన తరువాత, వారి రెక్కలు అలసిపో యాయని ఇక ఓడలోనికి తిరిగి రమ్మని చేప్పండి. వారు కొద్ది సెపు అలసటతీర్చుకోవటానికి అనుమతించిన తర్వత మళ్ళీ వేళ్ళుటకు సిద్ధంచేయండి. గదిలో మరో కొమ్మను దాచి పెట్టేసమయంలో వాళ్ళు కల్లు మూసుకోవాలని చెప్పండి. ఈసారి కొమ్మను వారు కచ్చితంగా కనుగొనగలిగే స్థలంలో దాచి పెట్టండి. ఆతరువాత పిల్లలను కళ్ళుతెరువమని చెప్పండి. నోవహు రెండవసారి ఒక కిటికిని తెరుస్తున్నాడు. ఆరిన నేకోసం గురుతుగా ఏదైన తెమ్మని బైటికి పంపించాడు. మరి వారు ఆ కొమ్మ ఎక్కడుందో కనుక్కోగలరా? అని అడగండి.

4. మోషే తన చేతిని సముద్రము వైపు చూపించినప్పుడు దేవుడు ఏం చేసాడు? (దేవుడు సముద్రమును రెండు పాయలుగా చేసి, ఇశ్రాయేలీయులు ఆరిన నేల మీద నడిచి, ఆ సముద్రము దాటునట్లు చేసాడు)
5. ఫరో సైన్యము ఇశ్రాయేలీయులను వెంబడించారా? (అవును)
6. ఫరో సైన్యము ఏమైయ్యారు? (రెండు పాయలుగా చీలిన నీళ్ళు తిరిగి ఒకటిగా కలిసిపోయినప్పుడు ఫరో సైన్యమంతా అందులో మునిగి చనిపోయారు)

**వినోద సమయము: (10 నిమి)**
'మీరేం చూసారు?' (ఆక్టివిటి)

**ప్రత్యామ్నాయ వినోద సమయం : (10 నిమి)**
ఎర్రసముద్రము దాటుట (ఆట)

**ముగింపు ప్రార్ధన మరియు అల్పాహారం : (10 నిమి)**
దేవుని ప్రేమ కనికరము కొరకు కృతజ్ఞతాస్తుతులు చేల్లిస్తూ ప్ర్రార్ధన ప్రారంభించండ.
ఆ తరువాత జంతుకులు / మురుకులు అల్పాహారముగా ఇవ్వండి.

**వచ్చేవారము**
వచ్చేవారము మరో ఉత్సాహకరమైన కధను నేర్చుకొనుటకు తిరిగి రమ్మని చెప్పండి.

## 'మీరేం చూసారు?' (ఆక్టివిటి)

పిల్లలకు ఏకాగ్రతను పెంచే వినోదము.



**కావలసిన వస్తువులు:**
ఈ పుస్తకములో ఇవ్వ బడిన మోషే చిత్ర పఠం

**సిద్ధపాటు:**
తరగతికి ముందు మోషే చిత్రంతో ఉన్న పఠాన్ని సిద్ధంగా ఉంచండి.

**మీరు చేయవలసింది:**
మోషే ఎర్రసముద్రము చీల్చుటను గూర్చి వివరించండి.
మీరు ఆ చిత్రాన్ని పిల్లలకు త్వరగా చూపించిన తరువాత, కొన్ని ప్రశ్నలు వేయండి.



2.మోషే తల్లి అతనిని ఇంక ఎంత మాత్రమూ దాచలేకపోయినప్పుడు ఏమి చేసింది? (మోషేను జమ్ము పెట్టిలో ఉంచి దానిని నైలునది ఒడ్డున ఉంచింది.)
3.మోషేకు ఏమి సంభవించునో చూచుటకు దూరముగా ఎవరు నిలిచియున్నారు? (అతని అక్క)
4.నైలు నది ఒడ్డున వున్న మోషేను ఎవరు కనుగొన్నరు? (ఫరో కుమార్తె)
5.ఫరో కుమార్తె నది దగ్గరకు ఎందుకు వెళ్ళింది? (స్నానము చేయడానికి)
6.ఫరో కుమార్తెకు ఆ బిడ్డను పెంచుటకు ఎవరు లభించారు? (మోషే తల్లి)

**వినోద సమయం:**
పిల్లలు రంగులు వేయుటకు బాలుడైన మోషే కలరింగ్ పేజీలు ఇవ్వండి.

**ముగింపు ప్రార్ధన / అల్పాహారము: (10 నిమి)**
దేవుని ప్రేమ కొరకు మరయు ఆయన కాపుదలకొరకు కృతజ్ఞతాస్తుతులు చెల్లిస్తూ ప్రార్ధన ప్రారంభించండి.
బిస్కెట్లు, పీనట్ బటర్ లేక జామ్ ను ఉపయోగించుకొని, చిన్ని చిన్ని బుట్టలులాగా చేసి పిల్లలకు అల్పాహంగా ఇవ్వవచ్చు. ఆ బుట్టలలో చిన్ని చిన్ని గోలీలు (చాకొలెట్) వేస్తే అది మోషే ఉన్న బుట్టలాగ తయారవుతుంది.

**ముగింపు కార్యక్రమము:**
వారు వెళ్ళే ముందు, దేవుడు మన ప్రతీ ఒక్కరి కోసం ఒక ఉద్దేశము కలిగి ఉన్నడని మరియు మోషేను ఏవిధముగా కాపాడాడో అదే విధముగా మనలను కూడా కాపాడుతాడని వివరించండి. వారు ఈ సమయములో డ్రాయింగ్ పేపర్స్ పూర్తి చేయవచ్చు. లేక దేవుడు వారిని ఏ విదముగా కాపాడుతాడో ఒక బొమ్మ గీసి చూపించవచ్చు.

**వచ్చే వారము:**
వచ్చే వారము, దేవుడు తన ప్రజల్ని కాపాడుటకు ఎర్ర సముద్రమును ఏ విధముగా ఉపయోగించుకున్నాడో తెలుకొనుట తిరిగి రండి.






# 8. ఐగుప్తు నుండి తప్పించుకోవడం

**పాఠ్య ఉద్దేశ్యము:**

పాఠం పూర్తైన తరువాత, పిల్లలు, దేవునికి కంటే శక్తివంతమైనదేదియు లేదని, ఆయన తన ప్రజల్ని ప్రేమించి రక్షిస్తాడు తెలుసుకుంటారు.

**పిల్లలు వచ్చునప్పుడు:**

ఈ రోజు మన  కథలో దేవుని ప్రజలు మోషేను వెంబడించి భానిసత్వము నుండి ఏ విధంగా బయట పడ్డారో తెలుసుకుంటామని వివరించండి.

**ప్రారంభ ప్రార్ధన మరియు స్తుతి ఆరాధన: (5 నిమి)**

**కంఠత వాక్యము:**

'యెహోవా వలనే నాకు సహాయము కలుగును; ఆయన భూమ్యాకాశములను సృజించినవాడు' (కీర్తనలు:121:2)

దేవుడు మనలను  ప్రేమిస్తున్నాడని, మనము భయపడనవసరము లేదని, మనము అడిగినప్పుడు దేవుడు తప్పకుండా మనకు సహాయము చేస్తాడని పిల్లలకు వివరించండి.

**బైబిలు కథ:**

ఐగుప్తు నుండి విడుదల

**వాక్య భాగము:** నిర్గమాకాండము14 : 5-31

**చర్చించవలసిన ప్రశ్నలు:**

1. ఫరో దేవుడు ప్రజలను పంపించడానికి ఒప్పుకున్నాడు కాని మళ్ళీ తన మనస్సు మార్చుకున్నాడు ఎందుకు? (ఫరో కోసము దేవుని ప్రజలు అన్ని పనులు చేసేవారు. వారు వదిలి వేళ్ళిపోతే పనులు చేయడానికి ఎవ్వరూ ఉండరు)

2. ఇశ్రయేలీయులు, ఫరో సైన్యము వారి మీదికి వచ్చుట చూచినప్పుడు ఏం చేసారు? (వారు చాలా భయపడిపోయారు మరయు వారు దేవునికి మొర్రపెట్టారు)

3.మోషే ఇశ్రాయేలీయులతో ఏమన్నడు? (భయపడవద్దని, దేవుడు వారితో యుద్దము చేయునని వారితో చెప్పెను)





**ఈ విదంగా అనేకసార్లు వారికి చూపించిన తరువాత ఈ ప్రశ్నలు వేయండి.**

1. ఈ చిత్రములో  బైబిల్లోని ఏ వ్యక్తి ఉన్నడు? (మోషే)

2. మోషే ఏం చేస్తున్నాడు? (ఎర్రసముద్రమును రెండు పాయలుగా చీల్చుతున్నాడు)

**చిత్రాన్ని రెండవ సారి చూపించి మళ్ళీ ప్రశ్నలు అడగండి.**

3. మోషే ధరించిన పై వస్త్రము ఏ రంగులో ఉంది? (నీలి రంగు)

4. మోషే పై ఉన్న అంగీ అంచుల రంగు ఏమిటి? (ఎరుపు)

**చిత్రాన్ని మూడవ సారి చూపించి మళ్ళీఈ ప్రశ్నలు అడగండి.**

5. చిత్రములో ఎన్ని చేపలున్నాయి? (రెండు)

6. మోషేకు ఎదురుగా క్రింద ఏమి ఉన్నాయి? (రాళ్ళు)

మనము క్రొత్తవిషయాలు నేర్చుకుంటున్నప్పుడు ఏకాగ్రత ఉంచడం చాలా అవసరం. ప్రత్యేకంగా బైబిలు నుండి నేర్చుకుంటున్నప్పుడు చాలా అవసరము.

## ఎర్ర సముద్రము దాటుట (ఆట)



**కావలసిన వస్తువులు:**

1 పెద్ద దుప్పటి

**మీరు చేయవలసినది:**

ఆట ఆడకముందు పిల్లలకు మోషే ఎర్ర సముద్రము చీల్చుటను గూర్చి వివరించండి. ఇద్దరు పిల్లలు దుప్పటి నాలుకు మూలలు పట్టుకోవాలి. ఒక దిక్కున పిల్లలందరు వరుసగా నిలువబడాలి. మొదట నిలువబడి యున్న విధ్యార్ధి మోషే వలే నటించాలి. మొదట నిలువబడిన విధ్యార్ధి అతని చేయి చాపినప్పుడు, దుప్పటి  పట్టుకున్న పిల్లలు దానిని పైకి లేపాలి.  ఎప్పుడైతే దుప్పటి పైకి లేస్తుందో అప్పుడు వరుసగా నిలువబడిన పిల్లలందరు దుప్పటి క్రింద నుండి వెళ్ళాలి.  దుప్పటి క్రిందికి  వచ్చువప్పుడు పిల్లలు అక్కడే ఉంటే వారు ఓడి పోతారు. ఈ విదంగా పిల్లలందరూ ఒక్కొక్కరుగా ముందు నిలువబడిమోషే వలే నటించునట్లు సహాయము చేయండి.

## ఎర్రసముద్రమును విభజించుట (కథ)

*ఎర్ర సముద్రమును విభజించుట ద్వారా దేవుడు అద్భు తరీతిగా ఆయన పిల్లలను ఫరో నుండి ఏవిధముగా తప్పించాడో ఈ కథ తెలిపె కథ ద్వారా తెలుసుకుంటాము.*

**కావలసిన వస్తువులు:**

మోషే ఎర్రసముద్రమును విభజించే చిత్రము

**పరిచయము:**

ఇశ్రాయేలీయులు చాలాకాలము ఐగుప్తులో ఉండి, పని చేయుటకు బలవంతము చేయబడ్డారు. ఇశ్రాయేలీయులు నివసించడానికి స్వంత స్థలాన్ని దేవుడు ఇవ్వాలనుకున్నాడు. దేవుడు ఐగుప్తు రాజగు ఫరోకు, మోషే ద్వారా తన ప్రజలను విడిపించమని చెప్పినప్పుడు, ఫరో ఓప్పుకొనడు. ఫరోను ఒప్పించుటకు దేవుడు ఐగుప్తుతీయుల మీదికి చాలా తెగుల్లు పంపించెను. (నిర్గమాకాండము14:5-31)

ఆఖరి తెగులు తరువాత ఫరో మోషేను అహరోనును పిలిచి ఐగుప్తు విడిచి వెళ్ళమని, దేవుని పిల్లలందరిని వారితో తీసుకొని వెళ్ళమని చెప్పాడు. ఐగుప్తీయులందరూ ఇశ్రాయేలు ప్రజలను వీలైనంత త్వరగా విడిచివెళ్ళమని అడిగారు.....

ప్రజలు పగటి వేళయందు, రాత్రివేళయందు ప్రయాణించుటకు పగటివేళలో మేగస్తంభములా రాత్రివేళలో అగ్నిస్తంభములా దేవుడు వారికి ముందుగావేళ్ళెను. ప్రజలందరూ చాలా దూరం నడిచిన తరువాత, దేవుడు మోషేతో ఎర్ర సముద్రము వైపు వారి గుడారములను వేసుకోమన్నాడు.

ఫరో అతని అధిపతులు ఇశ్రాయేలు ప్రజలను వెళ్ళనివ్వకుండా మరలా వారి మనస్సులను మార్చుకొని, మనమేం చేస్తాం? మనకోసం పని చేయకుండా ఇశ్రాయేలీయులను ఎందుకు విడిచిపెట్టాలని, ఫరో అనుకొని, సైన్యాన్నంతటిని పిలిచి, దేవుని ప్రజలను తిరిగి ఐకుప్తుకు తీసుకొని రమ్మని ఆజ్ఞాపించాడు.

ఇశ్రాయేలీయులు ఐకుప్తు సైన్యం వారి మీదికి వచ్చుట చూసారు. వారు చాలా భయపడి దేవునికి మొర్రవెట్టసాగారు. మోషే ప్రజలను భయపడవద్దని ధైర్యంగా ఉండమని, దేవుడు వారి పక్షంగా యుద్ధంచేస్తాడని చెప్పాడు. దేవుడు మోషేను ఎర్రసముద్రమును విభజించుటకు తన చేతి కర్రను ఎత్తి దాని వైపు చూపమన్నాడు. ఇశ్రాయేలీయులందరు ఆరిన నేలమీద నడిచి, సముద్రము దాటి వెళ్ళిపోవునట్లు ఈ విధంగా చేయమన్నాడు.



మోషే ఎప్పుడైతే సముద్రము వైపు తన చేయిచాపాడో అప్పుడు దేవుడు బలమైన గాలిచేత సముద్రమును తొలగించి, దానిని ఆరిన నేలగా చేసాడు. నీళ్ళు విభజించబడినప్పుడు ఇశ్రాయేలీయులు సముద్రము మద్యను, ఆరిన నేలపై నడిచిపోయారు. అప్పుడు నీళ్ళు వారి కుడివైపు, ఎడమవైపు గోడలా నిలిచాయి.

ఫరో సైన్యమంతా దేవుని ప్రజలను ఇంకా వెంబడిస్తూనే ఉన్నారు. దేవుడు ఐగుప్తు సైన్యమును చూచి వారి రధ-చక్రములు ఊడిపడునట్లు చేసి, రధములను తోలుట కష్టతరంగా చేసాడు. అప్పుడు ఐగుప్తీయులు 'ఇశ్రాయేలీయుల నుండి పారిపోదాము, దేవుడు వారి పక్షమున యుద్ధము చేస్తున్నాడు' అన్నారు.

ఐగుప్తు సైన్యము మీదికి తిరిగి నీళ్ళు వచ్చునట్లు, సముద్రము మీది నీ చేయ్యి చాపు. అప్పుడు నీళ్లు తిరిగి తన స్థానములోనికి వచ్చేస్తాయని దేవుడు మోషేతో చెప్పాడు. దేవుడు చెప్పినట్లే నీళ్ళుతిరిగి వచ్చి ఫరో సైన్యన్నంతటిని కప్పివేసాయి. వారిలో ఒక్కడు కూడా మిగలలేదు.

దేవుడు ఐగుప్తుయులకు చేసిన గొప్పకార్యమును ఇశ్రాయేలీయులు చూచినప్పుడు, వారు దేవునికి భయపడి ఆయనయందు నమ్మికయుంచిరి.

బేత్లేహేములో నివసించింది తను ఇంక ఎప్పుడూ కూడా విగ్రహారాదన (అది మంచిది కాదు) చేయలేదు రూతు దేవుని వెంబడించి (అది మంచిది), ఆరాధించింది.

## 'దేవునియొక్క రంగుల ప్రపంచము'

*పిల్లలు, వారు నివసించే దేశముగురించి మరియు దేవుడు మన ప్రపంచాన్ని ఎంత అందంగా సృష్టించాడో తెలుసుకుంటారు.*



**కావలసిన వస్తువులు:**

పెద్ద ప్రపంచపటము లేక గ్లోబ్

ప్రపంచ పటము - కలరింగ్ పేజీ

**సిద్ధపాటు:**

పెద్ద ప్రపంచపటము లేక గ్లోబ్ సిద్ధంగా ఉంచుకొండి. కావలసినన్ని ప్రపంచపటాలు ఒకొక్కరికీ ఒకటి చొప్పున సిద్ధంగా ఉంచండి.

**మీరుచేయవలసినది:**

పిల్లలందరూ కూడుకొన్నప్పుడు ప్రపంచపటము లేక గ్లోబ్ చూపించి వారు నివసించే దేశమును గుర్తుపట్టేటట్లు సహాయం చేయండి తరువాత ఒకొక్కరికీ ఒక్కొక్క పటము ఇచ్చి, తమ దేశమునకు ఆకు పచ్చ రంగు వేయాలని చెప్పండి. ఇతర దేశాలకు ఎరుపురంగు లేక పసుపు పచ్చరంగు వేయాలని చెప్పండి. నీటికి నీలం రంగు వేయాలి వారు రంగులు వేస్తుండగా మొదలకు ప్రశ్నలు అడగండి.

1.మనము నివసించే దేశము ఏది?

2.మన దేశములో యేసుప్రభును ఆరాధిస్తారా?

3.మీకు వేరేదేశములో నివసించేవారు ఎవరైనా తెలుసా?

4.యేసుప్రభువు ప్రపంచదేశములో ఏయే భాగాలలో జీవించాడో తెలుసా? యేసుప్రభువు నివసించిన స్థలాన్ని పిల్లలకు పతము మీద లేక గ్లోబ్ లో చూపించండి.

**సిద్ధపాటు:**

పెద్ద ప్రపంచపటము లేక గోబ్ సిస్థంగా ఉంచుకొండి. కావలసినన్ని ప్రపంచపటాలు ఒకొక్కరికీ ఒకటి చొప్పున సిస్థంగా ఉంచండి.



# 9. రూతు దేవునిని వేంబడించుట

**పాఠ్య ఉద్దేశ్యము:**

పిలల్లు ఈ పాఠము ద్వారా, వారు దేవునికి చెందినవారని, వారు ఆయనను వెంబడించవలెనని తెలుసుకుంటారు.

**పిల్లలు వచ్చునప్పుడు: (10నిమి.)**

'దేవునియొక్క రంగుల ప్రపంచము' (ఆక్టివిటి)

**ప్రారంభ ప్రార్థన మరియు స్తుతి ఆరాధన: (5 నిమి)**

**కంఠత వాక్యం:**

నీవు నా దేవుడవు నేనునీకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించెదను(కీర్తనలు 118:28)

**<u>బైబిల్</u> కథ:** రూతు దేవుని వెంబడించుట (కథ)

**పరిచయం :**

ఈ రోజు మన కథలో ఒక యవ్వన స్త్రీ గురించి తెలుసుకుందాం. ఆమె నివసించె దేశములోని ప్రజలు విగ్రహారాదికులు , వారు దేవునిని ఆరాదించేవారు కాదు కాని ఈ యవ్వన స్త్రీ ఒక వ్యక్తిని కలుసుకోవడంద్వారా నిజమైన దేవుని గురించి తెలుసుకుంది. ఈ రోజు కథ ద్వారా ఆమె జీవితం ఏవిధంగా మారిపోయిందో తెలుసుకుందాం.

**వాక్యభాగము:** రూతు:1:1-18

**చర్చించవలసిన ప్రశ్నలు:**

1.మోయాబీయులు విగ్రహారాదన చేసారా లేక దేవుని వేంబడించారా? (విగ్రహారాధన చేసారు)

2.నయోమి మరియుఆమె ఇద్దరు కుమారులు ఏ గ్రామము నుండి వచ్చారు? (బేత్లెహేము)

3.రూతు మరియు ఓర్పా ఎక్కడ నివసించిరి? (మోయాబు దేశములో)

4.నయోమి బేత్లేహేముకు తిరిగి వేళ్ళినప్పుడు ఆమెతో పాటు ఎవరు వెళ్ళారు, రూతు లేక ఓర్పా? (.రూతు)

5.రూతు నయోమితో పాటు విగ్రహాలను పూజించడానికి వెళ్ళిందా ? (లేదు ఆమె నిజమైన దేవునిని వెంబడించాలనుకుంది)
6.మనము దేవునిని ఎప్పుడూ వెంబడించేవారముగా ఉండాలి కధా? (అవును)

**వినోదసమయం: (10 నిమి)**

ఎల్లప్పుడు దేవుని వెంబడించు

**ముగింపు ప్రార్ధన / అల్పాహారం : (10 నిమి)**

దేవుని ప్రేమా, కాపుదల కొరకు, మనం ఎక్కడ ఉన్నా ఆయన మనకు తోడుగా ఉన్నందుకు స్తుతి అర్పిస్తూ ప్రార్థించండి. వివిధ రంగుల చాక్లెట్లు (పిప్పర్మెంటు) అల్పాహారంగా ఇచ్చి, దేవుని లోకం కూడా అలాగే వివిధ రంగులతో, దేశాలతో, ప్రజలతో నిండియందని గుర్తుచేయండి.

**ముగింపు కార్యక్రమము:**

తండ్రి, కుమారా, పరిశుద్ధాత్మ(ఆట)

**వచ్చే వారం:**

మరో క్రొత్త పాఠము నేర్చుకొనుటకు వచ్చేవారం తిరిగి రండి.

---

## రూతు దేవునిని వేంబడించుట

*ఈ కథలో రూతు, ఏ రీతిగా నయోమితో బెత్లెహేముకు పోయి దేవుని వెంబడించిందో తెలుస్తుంది. (రూతు 1:1-18)*



మోయాబు అనే ఊరిలో రూతు, ఓర్పా అనె ఇద్దరు యవ్వన స్త్రీలు నివసించేవారు. మోయాబీయులు విగ్రాహారాదికులు. అది మంచిదికాదు. ‘ మంచిదికాదు‘ అని అందరూ చెప్పండి. దానికి బదులుగా వారు దేవుని వెంబడించాలి. అది మంచిది. ‘అది మంచిది‘ అని అందరూ చెప్పండి.



నేను‘విగ్రహారాధన‘ అని చెప్పిన ప్రతీసారీ మీరు ‘అది మంచిదికాదు‘ అని, ‘దేవుని వెంబడించాలి‘ అన్నప్పుడు, ‘అది మంచిది‘ అని మీరు చెప్పాలి.

ఒక రోజు రూతు మరియు ఓర్పా, బేత్లేహేము నుండి ఇద్దరు యవ్వనస్తులను కలిసారు. వారు దేవుని వెంబడించే (అది మంచిది) ప్రజలు. వారి పేర్లు మహ్లోను, కిల్యోను. చాలా కాలము వారి ఊరిలో వర్షాలు లేవు. అక్కడ భూమి ఎండిపోయి, ఆహారము లభించడంలేదు. అందువలన వారు బేత్లేహేమును వదిలి, తమ తల్లిఅయిన నమోమిని వెంటబెట్టుకొని విగ్రహారాధికులు (అది మంచిది కాదు) ఉన్న మోయాబుకు, చాలాదూరము ప్రయాణంచేసి వచ్చారు. ఎంతో కాలం కాకమునుపే, రూతు మరియు ఓర్పాలు, మహ్లోను, కిల్యోనులను ప్రేమించి పెళ్ళి చేసుకున్నారు. అది వారందరికి చాలా సంతోషకరమైన సమయంగా ఉండింది. నయోమి తన ఇద్దరు కోడండ్రను ప్రేమించి విగ్రహారాధనకు (అది మంచిది కాదు) బదులుగా, నిజమైన దేవుని వెంబడించడం (అది మంచిది) వారికి నేర్పించింది. కాని, పది సంవత్సరాల తరువాత మహ్లోను, కిల్యోను ఇద్దరు చనిపోయారు. అది చాలా విచారకరమైన సమయం. ఒక రోజు నయోమి బేత్లేహేములో ఆహారము లభిస్తుందన్న విషయం తెలుసుకుంది. దేవుడు అక్కడ అధిక వర్షాన్ని కురిపించాడు. దేవుని వెంబడించే (అది మంచిది) ప్రజలున్న తన సొంత దేశానికి వెళ్ళాలని ఆమె నిర్ణయించుకుంది. రూతు, ఓర్పాలు కూడా నయోమితో కలిసి తిరిగి బేత్లేహేముకు సుదూరమైన ప్రయాణమును ప్రారంభించారు. కొంత దూరం వేళ్ళిన తరువాత, నయోమి తన ఇద్దరి కోడండ్ర వైపు తిరిగి ‘మీరు తిరిగి మోయాబుకు వెళ్ళండి, అక్కడ దేవుడు మీకు వేరొక భర్తను మీకనుగ్రహిస్తాడు‘ అని చెప్పింది. మొదట రూతు, ఓర్పా ఇద్దరూ ‘లేదు మేము కూడా నీతో వస్తాము‘ అన్నారు. అప్పుడు నయోమి‘కూమార్తెలారా మీరు మరలి వేళ్ళండి. మీరు నాతో కూడా ఎందుకు వస్తారు? మిమ్మల్ని చూసుకోవడానికి నేను చాలా ముసలిదానిని‘ అని చెప్పింది. అప్పుడు ఓర్పా ముద్దు పెట్టుకొని, విగ్రహారాదికులైన (అది మంచిది కాదు)మోయాబు దేశము నకు తిరిగి వెళ్ళింది . కాని రూతు నయోమిని హత్తకొని తిరిగి వెళ్ళడానికి ఒప్పుకోలేదు. నయోమితో తను ఈ విధముగా చెప్పింది, ‘నన్ను విడిచిపెట్టమని బ్రతిమాలికొనవద్దు. నీవు వేళ్ళేచోటుకే నేను వస్తాను. నీవు నివసించేచోటునే నివసిస్తాను, నీ జనమే నా జవము, నీదేవుడే నా దేవుడు‘. (అదిమంచిది). ఈ విధంగా రూతు మోయాబుకు దూరంగా వెళ్ళి,

# 10.దేవుడు ఏలియాతో మాట్లాడుట

**పాఠ్య ఉద్దేశ్యము:**

దేవుని వాక్యమునకు మనము లోబడినట్లైతే ఆయన మనకు అద్భుతరీతిగా ఈవులును ఇస్తాడు.

**పిల్లలు వచ్చునప్పుడు:**

ఒక తెల్లని పోస్టర్ బోర్డు (చార్ట్), పాత మేగజీన్ (వార్తా సంచిక) తీసుకొని బల్లపై ఉంచండి. పిల్లలను ఆ పత్రికలో ఆహారపదార్థాలకు సంబంధించిన చిత్రాలను కనుగొనమని చెప్పండి. వారందరూ కలిసికట్టుగా పనిచేసి ఒక సంపూర్ణ భోజనాన్ని తయారు చెయాలని చెప్పండి. టీచర్లు వాటిని సరైన విధానంలో అతికించడానికి పిల్లలకు సహాయం చేయండి. దానిని పోస్టర్ బోర్డుపై అతికించండి.

(లేక)

ఏలియా కలరింగ్ పేజి ఇచ్చి రంగులు వేయించండి.

**ప్రారంభ ప్రార్థన మరియు స్తుతి ఆరాధనః (5 నిమి)**

**కంఠతా వాక్యము:**

తన యందు భయభక్తులు గల వారికి ఆయన ఆహారము ఇచ్చును (కీర్తనలు 111:5) దేవుని యందు భయభక్తులు కలిగియుండుట అంటే భయపడిపోవడం కాదు గాని దేవుని వాక్యమును అనుసరించడం అని చెప్పండి. (కీర్తనలు 111:10)

**బైబిలు కథ:**

కథ చేప్పే ముందు పిల్లలందరినీ మీ చుట్టూ కూర్చోబెట్టుకొండి. ఈ క్రింది భాగంలో ఇచ్చిన పాఠ్య పరిచయాన్ని ఉత్సాహకరంగా, పిల్లలను ఆకర్షించే విధంగా చదువండి.

**పాఠ్య పరిచయం:**

ఈ రోజు మన కథ ఏలీయా అనే ప్రవక్త గురించి. ప్రవక్తలు చాలా ముఖ్యమైన వారు. ప్రజలు దేవుని వాక్కును, ప్రవక్తల ద్వారా వినేవారు. ఏలియా జీవిస్తున్న కాలములో ఇశ్రాయేలు దేశమును ఆహాబు అనే రాజు పరిపాలించేవాడు. కాని ఆయన ఒక చెడ్డ రాజు. అతనికి ముందు పరిపాలించిన రాజులందరికంటె ఇతడు ఎక్కువ పాపము



## ఎల్లప్పుడు దేవుని వెంబడించు

*ఈ ఆట ద్వారా పిల్లలు వెంటనే దేవుని వెంబడించడంగురించి తెలుసుకుంటారు.*

**మీరు చేయవలసినది:**

మొదటిగా పిల్లలందరినీ నిలువబెట్టండి. మనమెక్కడికి వెళ్ళినాగాని దేవుని వెంబడించాలని వివరించండి మీరు ఒక రంగు పేరు చేప్పండి. పిల్లలు మీరు చెప్పిన రంగు గదిలో ఎక్కడైనా ఉంటే, దాని దగ్గరకు పోయి, ఆ వస్తువు మీద వారి చెయ్యి ఉంచాలి. చిన్న పిల్లలు , అందరూ ఆ రంగుని గుర్తించి దానిని పట్టుకునేంతవరకూ వేచి ఉండండి. ఒకరి కంటే ఎక్కువ మంది పిల్లలు ఆ రంగుగల వస్తువు ముట్టుకోవచ్చు. పెద్ద పిల్లలు, ఐదు అంకెలు లెక్క పెట్టెలోపు అడిగిన రంగుగల వస్తువును ముట్టుకోవాలి. ఈ విధంగా ఇంకా సాహసవంతంగా ఈ ఆటను ఆడవచ్చు.

**మీరుచెప్పవలసినది:**

మీరు ఎక్కడికి వెళ్ళినాగాని, కొట్టుకు గాని లేకా దూరప్రయాణంగాని, మీరు నివసించడానికి ఒక క్రొత్త ప్రదేశానికి వెళ్ళినాకూడా దేవుడు మీతో కూడా అక్కడ ఉంటాడు. మరియు దేవుడు, మనము ఆయనను వెంబడించాలని కోరుకుంటాడు. ఎందుకనగా ఆయన సర్వాంతర్యామీ (అన్ని చోట్లా ఉంటాడు), మనము ఎక్కడికి వెళ్ళినాగాని మనము దేవునిని వెంబడించ వచ్చును. నేను ఒక రంగు చెబుతాను, మీరు గదిలో ఆ రంగు గల వస్తువును కనుగొనాలి. వీలైనంత త్వరగా వెళ్ళిదానిని ముట్టుకోవాలి. సరే! మీరు ఎంత త్వరగా చేస్తారో చూద్దాం. అందరు సిద్ధంగా ఉన్నారా?

అందరు ఏదైనా పచ్చదాన్ని ముట్టి దేవుని వెంబడించండి

అందరు ఏదైనా తెల్లదాన్ని ముట్టి దేవుని వెంబడించండి

అందరు ఏదైనా ఎరుపుదాన్ని ముట్టి దేవుని వెంబడించండి



## తండ్రి, కుమారా, పరిశుద్ధాత్మ (ఆట)

*ఇది అన్ని వయస్సులపిల్లలకు వినోదాన్నిచ్చే ఆట. త్రత్వము లోని ముగ్గురు వ్యక్తులనూ గుర్తించడమును బట్టి మనము ఆటలో నిలువగలుగుతాం.*



**సిద్ధపాటుః**

ఆట ప్రారంభించక ముందు, నేల మీద 15-20 అడుగుల పోడవు గీతను సుద్ధముక్కతో

లేక చాక్ పీస్ తో గీయండి.  లేకపోతే, ఒక్కొక్క పిల్లవానికి 2 అడుగుల గీత గీయండి. ఈ ఆటలో తండ్రి, కమారుడు, పరిశుద్ధాత్మ అనే మూడు పదాలు ఉపయోగిస్తాము.

**తరగతిలో మీరు చేయవలసినదిః**

మొదటిగా, గీత ఆధారంగా వరుసగా పిల్లలందరూ ఒకే వైపు నిలువబడాలి.  మీరు గట్టిగా 'తండ్రి', 'కుమారుడు', పరిశుద్ధాత్మ', అని పలికినప్పుడు, పిల్లలు ఏం చేయాలో ఒక సారి చేసి చూపించండి.

'తండ్రి' అని వారు విన్నప్పుడు, 

రెండు కాళ్ళతో గీతకు ఎడమవైపు గెంతాలి.

'కుమారుడు' అని వారు విన్నప్పుడు, 

రెండు కాళ్ళతో గీతకు కుడివైపు గెంతాలి.


'పరిశుద్ధాత్మ' అని వారు విన్నప్పుడు, 

గీత వారి రెండు కాళ్ళకు మధ్య ఉండునట్టు గెంతాలి.

ఏవైనా తప్పులు చేసినట్లైతే, అంటే తప్పటడుగు వేయడం, గీతను తొక్కడం, క్రిందపడిపోవడం మొదలగు తప్పులు చేసినప్పుడు వారు మళ్ళీ ఆట మొదలుపెట్టేంతవరకు  బైట కూర్చోవాలి.  చివరి వరకు ఆడగలిగినవారు గెలుస్తారు. నాయకునిగా నడిపించే మీరు, చాతుర్యంతో, వారు ఏదైనా తప్పు చేసేటట్లు చేయాలి. ఉదాః అలవాటు పడేంతవరకు తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్మ అని చెప్పండి. ఆ తరువాత వాటిని తారు మారు చేసి చెప్పండి.



<u>కలరింగ్ పేజీ</u>



అద్భుత బోజనం కార్డులుః

వీటిని ఆరు కార్డులుగా కత్తిరించండి.





చేసాడు. అతడు విగ్రహారాధన కూడా చేసేవాడు. అతను ఆరాధించే దేవత వర్షాలు కురిపించగలదని అనుకున్నాడు. ఆహాబును బట్టి దేవుడు చాలా చాలా కోపపడ్డాడు. అతడు దేవునికి ఎంత విరుద్ధంగా ఉన్నాడో తెలుపడానికి, దేవుడు వర్షాలు నిలిపి వేసి, తిరిగి కురిపించువరకూ కరువు ఉండునట్లు నిర్ణయించాడు. వారి ప్రియమైన ప్రవక్త వారి దగ్గర ఉండకుండా దేవుడు ఏలియాను పంపివేసాడు. ఇప్పుడు ఏలియా ఈ దుష్ట రాజుతో జరగబోయే దాన్నిగురించి ఏమి చెప్పాడో ఈ కథలో తెలుసుకుంటాం.

**వాక్యభాగము:** 1 రాజులు 17:1-6

**చర్చించవలసిన ప్రశ్నలు:**

1. దేవుడు వర్షమును ఆపివేయుటకు కారణం ఆహాబు మంచితనమా చెడుతనమా? (చెడుతనము)

2. దేవుడు ఏలియాను పంపివేసాడా? (అవును)

3.ఏలియాకు ఆహారము ఏ విధముగా లభించింది? (దేవుడు కాకోలములతో రొట్టెను, మాంసమును, పంపాడు)

4.ఏలియా రొట్టె,మాంసములతో పాటు ఎం త్రాగాడు? (వాగు నీళ్ళు)

5.ఏలియా ఎవరికి లోబడ్డాడు? (దేవునికి)

6.దేవునికి ఎవరెవరు లోబడి ఉండాలి? (ఆహాబు, నీవు, నేను, మనమందరమూ)

**వినోద సమయం: (15 నిమి)**

అద్భుతమైన భోజనం (ఆక్టివిటి)

**ప్రత్యామ్నాయ వినోద సమయం: (15 నిమి)**

ఏలియా చిత్ర కథ (ఆక్టివిటి)

ఆక్టివిటి షీట్లు అందరికీ ఇచ్చి వాటిలో ఇచ్చిన సూచనల ప్రకారము పూర్తి చేయుటకు సహాయం చేయండి.

**ముగింపు ప్రార్ధన / అల్పాహారం: (10 నిమి)**

మనము తిని సంతోషించుటకు మనకు కావలసినవి అధ్భుతరీతిలో మనకు దేవుడు ప్రసాదిస్తున్నాడు కాబట్టి ఆయనకు కృతజ్ఞతాస్తుతులు చెల్లిస్తూ ప్రార్ధన ప్రారంభించండి. పిల్లలకు అల్పాహారముగా ఏవైన పండ్లు గాని తినుబండారాలు గాని ఇవ్వండి. మొక్కలు,

చెట్లు కూడా ఆహారం సిద్ధపరుచుకుంటాయి వాటిని పోశించడానికి ఆకాశము నుండి వర్షము కురుస్తుంది మరియు సూర్యుడు పండ్లు తియ్యగా అవడానికి సహాపడతాడు. ఇవన్ని అద్బుతాలే అని వివరించండి.

**వచ్చే వారము:**
వచ్చేవారం మరింత ప్రాముఖ్యమైన బైబిలు వ్యక్తులను గూర్చి నేర్చుకోడానికి తప్పకుండా రండి.

---

## అద్భుతమైన భోజనం



**కావలసిన వస్తువులు:**
రొట్టె, మాంసం షీటులు, కుర్చి

**సిద్దపాటు:**
రొట్టె, మాంసం షీట్లు సిద్ధంగా ఉంచండి.

**మీరు చేయవలసింది:**
మొదట పిల్లలందరిని జంటలుగా విడదీయండి. ఆ తరువాత ఒకరిని కాకోలములాగా, ఇంకొకరిని ఏలియాలాగా ఎంచుకొండి. ఉదాహరణకు పెద్ద పిల్లలు గాని పొడువుగా, ఉన్నవారు గాని పొడువు జుట్టు ఉన్న వారు కాని కాకోలములా ఉండవచ్చు. ఈ విధంగా ప్రతి ఒక్కరూ కాకోలములాకా ఉండునట్లు సహాయం చేయండి. కాకోలములా ఉండే పిల్లలకు మూడు 'మాంసపు' కార్డులు మరియు మూడు 'రొట్టె' కార్డులు ఇవ్వండి. వారు ఒక ఎత్తువో నిలబడి (కుర్చీపై నిలబడవచ్చు) క్రిందికి కార్డులు పడవేయ్యాలి. వాి సహచరుడు. కింద కూర్చుని కార్డులు నేలకు తాకకముందేవాటిని పట్టుకోవాలి. ఏ టీమ్ అయితే ఎక్కువ కార్డులు పట్టుకుంటారో ఆ టీమ్ గేలిచినట్లు. పాత్రలు ఒకరివి ఒకరు మార్చుకొని మల్లీ ఆటను ఆడవచ్చును ఆట ఇంకా ఆశక్తి కరంగా ఉండాలంటే మీరు చెప్పేంతవరకూ ఎవరూ కూడా కార్డులను క్రిందపడ వేయకూడ దని చెప్పండి.



**మీరు చెప్పవలసింది:**
చాలా కాలం క్రితం దేవుడు ఏలియాను దూరంగా ఒక వాగు ఉండే చోటుకు వెళ్ళమన్నాడు. అక్కడ దేవుడు ఏలియాకు కాకోలము ద్వారా ఆహారము పంపాడు. ఈ ఆటలో మనము కాకోలములాగా నటించి అవి ఎగురూతూఉండగా ఆహారము క్రంద పడవేసినట్లు చేస్తాము. అవి అడవి పక్షులు, వాటికి ప్రజలంటె భయము, అయినా కాని అవి దేవుడు ఇచ్చిన ఆజ్ఞకు లోబడ్డాయి.

దేవునికి అవిధేయత చూపాడు)

6.దేవుడు మనలను చేయకూడదు అన్న పని చేయడం మంచిదా? (మంచిది కాదు)

**వినోద సమయం: (10 నిమి)**

రోబోట్ నడక (ఆట)

**ప్రత్యామ్నాయ వినోద సమయం: (10 నిమి)**

టెలిఫోన్ చిత్రం (ఆక్టివిటీ)

**ముగింపు ప్రార్థన / అల్పాహారము: (10 నిమి)**

దేవుడు మనలను అనుదినమూ నడిపిస్తున్నందుకు కృతజ్ఞతాస్తుతులు చెల్లిస్తూ ప్రార్థన ప్రారంభించండి. ఏదైన అల్పాహారము వారు తినుచుండగా, దేవుడు మనలను బైబిలు ద్వారా, టీచర్ల ద్వారా, తల్లిదండ్రులు ద్వారా, ఇంకా అనేకులు ద్వారా చెడ్డ పనులు చేయకుండా నడిపిస్తాడని వివరించండి.


**ముగింపు కార్యక్రమముః**

గొంగలి పురుగు పరుగు (కేటర్ పిల్లర్ చేజ్)

---

## రోబోట్ నడక

***మనము దేవుని స్వరము వినకపోయినా, ఆయన మన హృదయాలను తాకడం ద్వారా మనలను ముందుకు నడిపిస్తాడు.***



**తరగతిలో మీరు చేయవలసినది:**

పిల్లలు జంటలుగా విడిపోవాలి. జంటలోని ఇద్దరు పిల్లల్లో ఒకరు రోబోట్ వలే ఉండాలి ఇంకొకరు వెనుక నిలువబడి రోబోటును నడిపించె వారిగా ఉండాలి. మాటలకు బదులుగా, కమాండర్, రోబోట్ను ముట్టుకోవడంద్వారా ఎటు వెళ్ళాలో తెలుపాలి. రోబోట్ గా ఉన్న వారు ఏం చేయాలో జాగ్రత్తగా ముందే తెలుసుకోవాలి.




## కలరింగ్ పేజీ




## ఏలియా చిత్ర కథ (ఆక్టివిటి)

ఈ రోజు కథలో చెప్పబడిన చిత్రాల చుట్టూ గీత గీయండి.














# 11. బిలాము, అతని గాడిద

**పాఠ్య ఉద్దేశ్యము:**

ఈ పాఠముద్వారా పిల్లలు మనము దేవునిని చూడలేకపోయినా ఆయన ఎల్లప్పుడు మనలను నడిపిస్తాడని తెలుసుకుంటారు.

**పిల్లలు వచ్చునప్పుడు:**

కావలసినన్ని గాడిద చిత్రాలు గదిలో అక్కడక్కడ దాచిపెట్టండి. పిల్లల వయస్సుకు తగినట్లు సులభంగా దొరికే చోట దాచిపెట్టండి. పిల్లలందరూ కూడుకొన్నప్పుడు గాడిద చిత్రపటాలను కనుగొని దానిని తీసుకొని వారికి నచ్చిన విధంగా రంగులు వేయమని చెప్పండి.

**ప్రారంభ ప్రార్థన మరియు స్తుతి ఆరాధన: (5 నిమి)**

**కంఠత వాక్యం:**

'యెహోవా నిన్ను నిత్యము నడిపించును' (యెషయా 58:11)

**బైబిల్ కథ:** బిలాము, అతని గాడిద (కథ)

కథ చెప్పే సమయంలో వారిని మీ చుట్టూ కూర్చొ పెట్టుకొనండి. అదేవిధంగా వారు రంగులు వేసిన బొమ్మలు కూడా చేతిలో పట్టుకొనమని చెప్పండి.

**వాక్య భాగము:** సంఖ్యాకాండము 22:21-35

**చర్చించవలసిన ప్రశ్నలు:**

1. బిలాము మోయాబుకు వెళ్ళడం దేవునికి ఇష్టమా? (ఇష్టము లేదు)
2. బిలాము దేవునికి లోబడ్డాడా? (లోబడ లేదు)
3. మోయాబుకు వేళ్ళే మార్గములో బిలాము ఏమి చూసాడు? (యెహోవా దూత ఖడ్గము దూసి చేతపట్టుకొని యుండుట)
4. బిలాము గాడిదను ఏం చేసాడు? (చేతి కర్రతో దానిని ముమ్మారు కొట్టాడు)
5. బిలాము దేవదూతలను మొదట ఎందుకు చూడలేకపోయాడు? (దేవుడు బిలాము సరియైనది చేయుటకు నడిపించాడు కాని బిలాము దేవునికి లోబడలేదు దానిగి బదులుగా

## బిలాము, అతని గాడిద (కథ)

*సంఖ్యాకాండము 22 : 21-35 ప్రకారము బిలాము, అతని యొక్క మాట్లాడే గాడిద*

*మోయాబుకు వెళ్ళే మార్గములో జరిగిన కథ.*



**కావలసిన వస్తువులు (ఆప్షనల్):**

గాడిద పటము

**పరిచయం:**

చాలా కాలం క్రితం అంటే బాల యేసు కూడ ఈ లోకానికి వచ్చి మనతో జీవించకముందు, బిలాము అనే వ్యక్తి ఉండేవాడు. ఒకప్పుడు బిలాము మంచి దేవుని ప్రవక్తగా ఉండేవాడు, కాని ఇప్పుడతడు దేవుని చిత్తాను సారముగా నడవడంలేదు. దేవుడు 'వద్దు' అని చెప్పినప్పుడు కూడా, బిలాము తన ఇష్టానుసారముగా చేసాడు.

మోయాబు రాజు, అతని శత్రువులను శపించమని బిలామును పిలిపించాలనుకున్నాడు. కాని, మోయాబు శత్రవులు దేవుడు ఎన్నుకొన్న ఇశ్రాయేలు ప్రజలు. అయితే, దేవుడు బిలామును వెళ్ళవద్దని చెప్పినా కూడా అతడు వినలేదు. అతడు మోయాబుకు వెళ్ళాలని నిర్ణయించుకొని రాజు కొరినట్లుగా చేయాలనుకున్నాడు.

### సంఖ్యాకాండము 22 :23-35

బిలాము దూర ప్రయాణము చేయవలసి ఉన్నది కాబట్టి ఉదయాన్నే లేచాడు. అతడు మోయాబు అధికారులతో సహా వెళ్ళవలసి ఉంది. అతని అవిధేయతకు దేవుడు కోపపడతాడని కూడా ఆలోచించకుండా, 'ఆహా! ఇది ఎంత గౌరవప్రధమైనది' అని తనలో తాను అతిశయించాడు. బిలాము నమ్మకమైన తన గాడిదను ఎక్కి, ఇద్దరు పని



<u>క్రింద ఇచ్చినకొన్ని సూచనలు అందరికీ తెలువండి.</u>

కమాండర్ రోబోట్ ఎడమ భుజము నొక్కినప్పుడు రోబోట్ ఎడమవైపుకు వెళ్ళాలి.

కమాండర్ రోబోట్ కుడి భుజము నొక్కినప్పుడు కుడివైపుకు వెళ్ళాలి.

కమాండర్ రోబోట్ వీపు మధ్యలో నొక్కినప్పుడు నేరుగా ముందుకు నడవాలి.

కమాండర్ తల మీద నొక్కినప్పుడు, రోబోట్ ఆగి పోవాలి

(కొన్ని నిమిషాలు కమాండర్, రోబోట్ను నడిపించే విధంగా చేయండి. ఆ తరువాత రోబోట్ను కమాండర్ గా మార్చి, ఆట మళ్ళీ ఆడవచ్చు.)

**మీరు చెప్పవలసింది:**

పిల్లలను ఈ విధంగా అడగండి:

మిమ్మలను కమాండర్ నడిపించడం మీకు సరదాగా అనిపించిందా?

ఒకవేళ కమాండర్ ఎటు వెళ్ళాలో మాటలతో చెప్పి ఉంటె, ఇంకా సులభమయ్యేదా?

కమాండర్ మాట్లాడకపోయినా మీరు ఎటు వెళ్ళాలో తెలుసుకోగలిగారా?


మనము దేవుని నిజ స్వరము వినకపోయినా గాని దేవుడు మనలను నడిపించగలడు. మనము ఆయనను వెంబడించడానికి నిర్ణయించుకున్నప్పుడు దేవుడు మన హృదయాలను తాకడం ద్వారా మనలను నడిపిస్తాడు.

## టెలిఫోన్ చిత్రం

'టెలిఫోన్' మనకు బాగా తెలిసిన ఆట. అయితే ఇందులో మనము మాటలకు బదులుగా చిత్రాన్ని చూపిస్తాము. పేపరు, పెన్సిలుతో బల్ల దగ్గరకూర్చుని వారి కళ్ళు మూసుకొని ఉండాలని పిల్లలందరితో చెప్పండి. ముందుగా టీచరు ఒక చిన్న సులభమైన చిత్రాన్ని (ఉదాహరణకు ఇల్లు గాని, కారు గాని, కుక్క గాని) గీసి, మొదట కూర్చున్న పిల్లవానికి చూపించాలి. అప్పుడు ఆ పిల్లవాడు కళ్ళు తెరిచి టీచర్ చూపిన చిత్రాన్ని పేపరుపై గీయాలి. తరువాత ఆ చిత్రాన్ని ప్రక్కనున్న పిల్లవానికి చూపెట్టాలి. ఈ విధముగా చివరిగా కూర్చున్న అమ్మాయి లేక అబ్బాయి వరకూ అందరూ బొమ్మను గీయాలి. అప్పుడు మొదట చిత్రానికి చివర చిత్రానికి ఉన్న తేడాను గుర్తించి వాటిలో కలిగిన మార్పులను గమనించండి. మనము ఏమి చేయవలెనో చెప్పడానికి దేవుడు మాటలు మాత్రమే ఉపయోగించడు. మనము ఆయన మీద దృష్టి కేంద్రీకరించినప్పుడు, మనలను నడిపించడానికి, ఆయన ఎల్లప్పుడు ఉన్నాడని ఈ ఆక్టివిటీ తెలుపుతుంది.

## గొంగలి పురుగు పరుగు (కేటర్ పిల్లర్ చేజ్)

*మనము దేవునికి దగ్గరగా ఉండి వెంబడించినప్పుడు ఆయన మనలను నడిపిస్తాడు.*



**మీరు చేయవలసింది:**


మొదటిగా పిల్లలందరినీ రెండు టీములుగా చేయండి. ఈ రెండు టీముల వారు ఒక పొడువైన కేటర్ పిల్లర్ లాగా, ఒకరి తరువాత ఒకరు ముందున్నవారి నడుము పట్టుకొని నిలువబడాలి. వారందరూ ఒకరినొకరు పట్టుకొన్నప్పుడు ముందున్న అమ్మాయి లేక అబ్బాయి మీగతా వారందరినీ నడిపించాలి. ఒకవేళ కేటర్ పిల్లర్ మధ్యలో విడిపోతే, అందరు ఆగిపోయి, తిరిగి జత కట్టి ఆటను కొనసాగించాలి. ఒక కేటర్ పిల్లర్ లో తలగా నిలుచున్నవారు ఇంకొక కేటర్ పిల్లర్ తోకను పట్టుకోవడానికి ప్రయత్నించాలి. ఒక వేళ 'తల'గా ఉన్నపిల్లవాడు 'తోక'గా ఉన్న పిల్లవాని నడుము పట్టుకుంటే వాడు కూర్చొవాలి. ఈ విధంగా రెండు కేటర్ పిల్లర్ ల తలగా ఉన్నవారు వారి టీములో ఎవరినీ కూర్చోనివ్వకుండా తప్పించాలి. తలలుగా ఉన్నవారు మాత్రమే మిగిలిపోయేంతవరకు ఆటను ఆడవచ్చు లేక ఒక కేటర్ పిల్లర్ మొత్తం పోయేంతవరకు ఆడవచ్చు. ఈ విధంగా సమయాన్ని బట్టి ఎన్ని సార్లైనా ఆడవచు.

**మీరు చెప్పవలసింది:**

ఈ ఆటలో దాదాపుగా వినోదమే ఉంది గాని, దాని ద్వారా యేసు ప్రభువును వెంబడించ గోరినప్పుడు దేవుడు మనకు మార్గదర్శకుడుగా, నాయకుడుగా ఉంటాడని తెలియపరచబడుతుంది. మనము యేసుప్రభువును వెంబడించాలంటే మనము ఆయనకు విధేయులమై యుండాలి. దేవుడు చేయమన్నవి మనము చేయాలి, దేవుడు వెళ్ళమన్న చోటుకు మనము వెళ్ళాలి.



## కలరింగ్ పేజీ



రాజ్యం ఈ చిన్నపిల్లలాంటి వారిదే' అన్నాడు.

అవును ఇది నిజమే, చిన్నపిల్లవాని వలే దేవుని రాజ్యాన్ని స్వీకరించని వాడు ఆ రాజ్యములోనికి ప్రవేశించలేడు. ఆయన ఆ చిన్న పిల్లల్ని దగ్గరు పిలిచి వాళ్ళపై తన చేతులుంచి ఆశీర్వదించాడు.

**చర్చించవసిన ప్రశ్నలు:**

1.ఒక వచనంలో, యేసుకు భాద కలిగిందని చూసాము. ఎందుకు బాదపడ్డారని మీరనుకుంటున్నారు? (ఆయన యొద్దకు పిల్లలు రాకుండా శిష్యులు ఆటంకపరిచారు గనుక, ఎందుకంటే వారు యేసుకు ముఖ్యమైన వారు. )

2.దేవుని రాజ్యము కెవలము పెద్దవారికే చెందుతుందా? (లేదు పిల్లలకు కూడా)

3.యేసు, కష్టమైన ప్రశ్నలకు సమాధానం ఇవ్వడం కంటే చిన్న పిల్లలతో సమయం గడపడం ముఖ్యమని అనుకున్నాడని మీరనుకుంటున్నారా? (అవును. యేసు ఆగి పిల్లలను ఆహ్వానించాడు.)

4.యేసు తన చేతులుతో చేర్చుకున్న పిల్లల్లో మీరూ ఒకరైతే, మీరు ఎలా స్పందించేవారు?

జ.................................................................................................................

5.ఇప్పుడు కూడా దేవుడు మీ చుట్టూ తన చేతులు ఉంచాడని మీకు తెలుసా?

జ.................................................................................................................

వినోద సమయం: (20 నిమి)

'బీ సంబడి ఫోర్ జీజెస్' (యేసు కొరకు ఒక ప్రత్యేకమైనవానిగా ఉండు)

**ప్రత్యామ్నాయ వినోద సమయం: (15.ని.మి)**

ఒక కూర్చికి ఒక కిరీటం (ఆట)

**ముగింపు ప్రార్థన మరియు అల్పాహారము:**

మనకు అధ్భుతమైన పరమ తండ్రిగా ఉంటూ, మన యెడల చూపించే గొప్ప ప్రేమకొరకు దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లిస్తూ ప్రార్దన ప్రారంభించండి. క్రీముతో నిండియున్న కప్ కేక్స్ (బన్) లేదా క్రీమ్ బిస్కెట్లు ఇవ్వండి. పిల్లలను ఇలా అడగండి, మీరు తింటున్న అల్పాహారంలో ప్రత్యేకత ఏంటి? కేక్స్ నిండుగా క్రీముతో నింపి ఉన్నాయి. అలాగే మనము కూడా ప్రతేకమైనవారమే. ఎందుకంటే దేవుడు మనలో ఉన్నాడు గనుక.



వారితో సహ అధికారులవెంట వెళ్ళాడు. అంతా బాగానే ఉంది. బిలాము ముఖములో పెద్ద నవ్వు కూడ ఉంది. హఠాత్తుగా! దారిని అడ్డగించి మధ్యలో ఒక దేవదూత ఖడ్గము ధరించి నిలువబడి ఉండటం, బిలాము యొక్క గాడిద చూచింది. . అప్పుడది ముందుకు వెళ్ళడానికి బదులుగా, ఖడ్గము నుండి తనను తాను కాపాడుకోడానికి దగ్గరలో ఉన్న పోలములోనికి వెళ్ళింది. కాని బిలాముకు ఏమి కనిపించలేదు. అందుచేత అతనికి తన గాడిద మీద చాలా కోపం వచ్చింది. అతడు గాడిదను కొట్టి, మళ్ళీ త్రోవలో వెళ్ళేందుకు దాన్ని బలవంతం చేసాడు.

కొంచెము సమయమైన తరువాత, ఇరు ప్రక్కల రాళ్ళతో కట్టిన గోడలా ఉన్న ఒక ఇరుకైన మార్గానికి వచ్చారు. అప్పుడు ఆ గాడిద, మళ్ళీ దేవదూత దారినడ్డగించడం చూసింది. గాడిద, ఖడ్గము నుండి తప్పించుకోడానికి గోడకు రాసుకొనేంత దగ్గరగా వెళ్ళింది. అలా చేసినప్పుడు బిలాము పాదములు గొడకు నొక్కుకున్నాయి. బిలాము తన గాడిద మీద మళ్ళీ కోపగించాడు. దానిని చాలా సార్లు కొట్టాడు.

మరి కొద్ది సేపటికి, దారిలో తిరిగి దేవదూత కనిపించింది. ఇప్పుడు కూడా బిలాము దూతను చూడలేకపోయాడు కాని గాడిద చూసింది. ఈ సారి దానికి ఎటూ వెళ్ళడానికి మార్గము లేక పోయింది. తనలో తాను ఇలా అనుకుంది, 'ఇప్పుడు నేనేమి చేయాలి? నేను ఎడమ వైపుకు గాని, కుడి వైపుకు గాని, వెనుకకు గాని వెళ్ళలేను'. ఇక ఏ మార్గము తోచక అది క్రింద కూలబడింది. బిలాముకు ఆ గాడిద మీద ఇంకా కోపం వచ్చి, తన కర్రతో ఇంకా గట్టిగా కొట్టాడు. ఉన్నట్టుండి, గాడిద బిలాము వైపు తిరిగి తన నోరు తెరచి మాటలాడ సాగింది. అది ఇలా అంది, 'నీవు నన్ను మూడు సార్లు కర్రతో కొట్టడానికి నీకు నేను ఎమి చేసాను?' గాడిద మాట్లాడుతుందని పట్టించుకోకుండా, దానికతడు ఈ విధంగా సమాధానమిచ్చాడు. 'నీవు నన్ను ఒక వెర్రి వాడిలా చేసావు. నా చేతిలోనేగనుక ఒక కత్తి ఉంటే, ఈ పాటికి నిన్ను నరికేసియుండేవాడిని'. అయితే ఆ గాడిద బిలాముతో, 'ఎన్నెన్నో సంవత్సరాలుగా నీవు స్వారీ చేస్తున్న నీ సొంత గాడిదను నేను. ఇంతకు ముందెన్నడు నీకు నేనిలా చేయలేదని నీకు తెలుసు' అని అంది. అప్పుడు దారిలో నిలువబడ్డ దేవదూతను బిలాము చూడగలిగాడు. ఆయన వినయముతో తన మోకాళ్ళ మీద పడి సాష్టాంగపడ్డాడు. అప్పుడు దేవదూత బిలాముతో ఇలాగు మాట్లాడ సాగింది. 'నీవెందుకు నీ గాడిదను కొట్టావు? అది నన్ను దారిలో

చూచి ఖడ్గము నీకు తగులునేమోనని నా దగ్గరికి రాలేదు. మోయాబుకు వెళ్ళాలా అని నీవు నన్నడిగావు. నేను వెళ్ళవద్దని చెప్పినా నీవు వినలేదు. నీవు నన్నడిగినప్పుడు, సరైన మార్గములో నిన్ను నడిపించాలనుకున్నాను. కాని నీవు వినలేదు.' అప్పుడు బిలాము దేవునికి విరుద్ధంగా చేసిన పాపాన్ని గ్రహించాడు. అతడు అధికారుల వెంట ప్రయాణము కొనసాగించాడు కాని, దేవుడు, బిలామును, ఇశ్రాయేలు ప్రజలను శపించనివ్వలేదు.



# 12. యేసుకు నేను ప్రత్యేకము

**పాఠ్య ఉద్దేశ్యము:**
మనము దేవుని పిల్లలము గనుక యేసుకు మనమేంతో ముఖ్యమైన వారమని మరియు ఆయన కన్నులకు ప్రత్యేకమైన వారమని పిల్లలు తెలుసుకుంటారు.

**పిల్లలు వచ్చినప్పుడు:**
తరగతి ప్రారంభానికి ముందు బల్లపై రంగు పెన్సిల్లు, క్రేయాన్స్ లేకా మార్కర్లు, ఖాళీ పేపర్ షీట్సు ఉంచండి. పిల్లలందరూ వచ్చినప్పుడు, వారిని ఒక ప్రత్యేకమైన వ్యక్తి గురించి ఆలోచించి, వారెందుకు ప్రత్యకమైన వారో చిత్రించి చూపించమని చెప్పండి. వారు ముగించిన తరువాత చిత్రాలను సేకరించి , వాలెంటీర్ ను ఆ చిత్రాల గురించి తరగతితో మాట్లాడాలని చెప్పండి.

**ప్రారంభ ప్రార్థన మరియు స్తుతి ఆరాధనాః (5 నిమి)**

**కంఠతా వాక్యము:**
చిన్న బిడ్డలను నాయొద్దకు రానీయ్యుడి, వారినాటంకపరచవద్దు, దేవుని రాజ్యము ఈలాంటివారిదే. (మార్కు 10:14).

**బైబిలు కథ:**
<u>పరిచయం:</u> ఒక రోజు యేసు ప్రభు చుట్టూ జనులు కూర్చుని, చాలా కష్టమైన ప్రశ్నలు వేస్తున్నారు. పరలోకంలో ఎపరు గొప్పవారు?, విడాకులు ఎప్పుడు తీసుకోవచ్చు?, దయ్యాలను ఎవరు వేళ్ళగొట్ట గలరు?, మొదలగు ప్రశ్నలు వేస్తూ ఉండగా, యేసు వారి ప్రశ్నలన్నిటికి జవాబులిస్తూ ఉన్నాడు. అకస్మాత్తుగా ఆయన ఆగాపోయాడు. ఈ ప్రశ్నలన్నింటికంటే ముఖ్యమైన సంఘటన అక్కడజరిగింది. అదేంటో మనము చూద్దాము.

**పాఠ్యభాగము:** మార్కు 10:13-16
తమ పిల్లలను చేర్చుకోవాలని కొంత మంది తల్లిదండ్రులు యేసు యొద్దకు తీసుకొని వచ్చినప్పుడు, శిష్యులు వారిని గద్దించారు. ఇది చూచి యేసుకు బాధ కలిగింది. ఆయన వారితో, 'చిన్నపిల్లలను నాయొద్దకు రానీయ్యుడి, వారినాటంకపరచవద్దు, దేవుని

**ముగింపు కార్యక్రమము:**

పిల్లలు వేళ్ళేముందు కొన్ని బైబిల్లో ఉన్న వారి పేర్లు చెప్పి వారి ప్రత్యేకత ఏమిటని అడగండి ఉదాహరణకు దావీదు ప్రత్యేకమైన వాడు. ఎందుకంటే అతడు బలశాలియైన గొల్యాతును దేవుని సహాయంతో చంపాడు.

**వచ్చే వారం:**


మన అద్భుతమైన దేవుని గురించి ఇంకా నేర్చుకొనుటకు వచ్చే వారం తిరిగి రండి. పిల్లలు వెళ్ళేముందు, కొన్ని బైబిల్లో ఉన్న వారి పేర్లు చెప్పి వారి ప్రత్యేకత ఏమిటని అడగండి ఉదాహరణకు దావీదు ప్రత్యేకమైన వాడు. ఎందుకంటే అతడు బలశాలియైన గొల్యాతును దేవుని సహాయంతో చంపాడు.

---

## 'బీ సంబడి ఫొర్ జీజస్' (యేసు కొరకు ఒక ప్రత్యేకమైనవానిగా ఉండు)

*ఈ క్రాఫ్ట్ ద్వారా పిల్లలు వారు యేసుకు ప్రత్యేక మని తెలుసుకుంటారు.*

**కావలసిన వస్తువులు:**



స్టాంప్ ప్యాడ్, ఇంకు, తెల్లని చార్టు పేపరు
పసుపు రంగు చార్టు పేపరు
కొన్ని రంగు పెన్సిల్స్ లేదా మార్కర్లు
గమ్ (జిగురు)
చేతులు కడుగుకోడానికి సబ్బు నీళ్ళు లేక ముందుగానే తడి చేసిన రుమాలు

**మీరు చేయవలసింది:**

తరగతి ముందు, పెద్ద అక్షరాల తో పేపరుపై ఈ విధంగా వ్రాయండి 'నేను యేసు కొరకు ఒక ప్రత్యేకమైనవానిగా ఉండగలను'. తరగతి జరిగినప్పుడు, పిల్లలందరు ఆ పేపరుపై ఇంకు ప్యాడు ఉపయోగించి వారి వ్రేలిముద్రలు వేయునట్లు సహాయం చేయండి. ఇదే విధంగా పసుపు రంగు పేపరుపై కూడా చేసి, వాటిని రెక్కలుగా కత్తిరించి అతికించండి. ఈ విధంగా అతికించిన తరువాత దానికి తుది మెరుగులు దిద్ది వారికి నచ్చిన రంగులు వేయమనండి.

**అన్వయము:**

పిల్లలకు కొన్ని సార్లు, చిన్నవారు కనుక వారిని వదిలేసినట్లుగా లేక వారంత ముఖ్య మైన

వారు కారనే భావన కలుగుతుంది. కొందరు వారి పట్ల మరింత శ్రద్ధ చూపాలని ఆశపడతారు, మరికొందరు త్వరగా నిరుత్సాహపడతారు. ఈ ఆక్టివిటీ ద్వారా పిల్లలు వారు యేసుకు ఎంతో ప్రత్యేకమని తెలుసుకుంటారు. పిల్లలను ఆయన చేతులలో చేర్చుకోవడానికి ఎప్పుడూ సిద్ధమే. వారు యేసును తమ హృదయములో చేర్చుకున్నప్పుడు ప్రత్యేకమైన వారనబడుదురు.

## ఒక కూర్చీకి ఒక కిరీటం.

*మ్యూజికల్ చైర్స్ ఆటను ఆడటంద్వారా దేవుడు వారిని ప్రేమిస్తున్నాడనే విషయం వారు తెలుసుకుంటారు.*



**కావలసిన వస్తువులు:**

కుర్చీలు,

కేసెట్ లేదా సీడీ

టేప్ రికార్డర్

పిల్లలను అభినందించుటకు స్టిక్కర్లు లేక ఇతర ఏవైనా, కార్డ్ బోర్డుతో చేసిన కిరీటం.

**మీరు చేయవలసింది:**

ఈ ఆటని మ్యూజికల్ చైర్స్ లాగే ఆడాలి, కాని కొంచెం వేరుగా ఆడుదాం. ఈ ఆటలో గెలుపుఓటములు ఉండవు. పిల్లల సంఖ్య కంటె ఒక సంఖ్య తక్కువ కుర్చీలను గుండ్రంగా అమర్చండి. సంగీతం వినబడుతుండగా పిల్లలను కుర్చీల చుట్టూ తిరగమని చెప్పండి. మీదగ్గర 'యేసు నన్ను ప్రేమించి' (జీజెస్ లవ్స్ మి ధిస్ ఐ నో) అనే పాట ఉన్న టేప్ లేక సిడి ఉన్నట్లైతే పెట్టండి లేకపోతే మీరే పాటను పాడవచ్చు. పిల్లలను కూడా పాడమనండి. మీరు పాటను ఆపివేసినా, లేక కూర్చొండి అని చెప్పినా, పిల్లలు ఒక కుర్చీలో కూర్చోవాలి. దేవుడు మనలను ప్రేమిస్తున్నాడు అనేవిషయం మనము ఎందుకు నమ్ముతున్నామో వివరించే ముందు. కుర్చీ దొరకని వారికి ఒక కిరీటాన్నివ్వండి. ఇది వారి గౌరవాన్ని నిలపడానికి చేస్తున్నాం. ఈ విధంగా వారు ఓడిపోయారని కాకుండా దేవుడు వారిని ప్రేమిస్తున్నాడు గనుక వారు ప్రత్యేకమైనవారని తెలుసుకుంటారు. ఇది అయిపోయిన తరువాత ఆ కిరీటం తీసివేసి, వారికి 'యేసు నిన్ను ప్రేమిస్తున్నాడు' అని వ్రాసి ఉన్న స్టిక్కరు ఇవ్వండి. అప్పుడు వారు ప్రక్కకు కూర్చొని ఆటను చూడవచ్చును. ప్రతీ ఒక్కరూ కిరీటం ధరించేంతవరకు ఒక్కొక్క కుర్చి తీసి ఆడండి.

## టీచర్ కొరకు సలహాలు

మీరు తరగతి కొరకు ప్రార్ధనాపూర్వకముగా సిద్ధపడుట మీకు, మీ పిల్లలకు దీవెనకరము.

వచ్చే వారం బోధించే పాఠమును వారం మధ్యలో (అనగా బుదవారం) సిద్ధపడి, తిరిగి శనివారం నాడు దానిని నెమరువెసుకొనుట మంచిది.

మీరు పాఠము కొరకు వారం మధ్యలో సిద్ధపడునప్పుడు దానికి నోట్సు రాసుకొనుట మంచిది. దీని నిమిత్తము మీరు ఒక నొట్సు గాని డైరీ గాని ప్రత్యేకముగా పెట్టుకొనుట మంచిది. మీరు తిరిగి శనివారం దానిని నెమరు వేసుకొనునప్పుడు అది మీకు చాలా ఉపయోగపడుతుంది.

పిల్లలకు పాఠము బోదించునప్పుడు లెసెన్ పుస్తకములో చూస్తూ బొదించరాదు.

వార మంతా మీరు బోధించే పాఠం కొసం, తరగతి కోసం, ప్రతీ పిల్లవాని కొసం ప్రార్ధనలో జ్ఞాపకము చేసుకొనండి. అప్పుడు మీరు పిల్లలతో గడిపే సమయము వారికి, మీకు ఆశీర్వాదకరముగా ఉంటుంది.

# సండే స్కూల్ పాఠాలు (Vol. 1)

కిడ్స్ సండేస్కూల్ ప్లేస్


**అనువాదం**

మేరీ టేంజరీనా

డోనా నిస్సి

ప్రేమలత



© KSSP, 2006

Translated with Permission

# పరిచయం - ప్రశంస

మీ చేతుల్లో ఉన్న 'సండే స్కూల్ పాఠాలు' మొదటి వాల్యుం, 'కిడ్స్ సండేస్కూల్ ప్లేస్' వెబ్ సైట్ ద్వారా ఇంగ్లీషులో ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుత బాలల ప్రపంచాన్ని ప్రభావితం చేస్తున్న సదుపదేశంగా నేను గుర్తిస్తున్నా. దీన్ని మన తెలుగు సంఘాల కోసం అందించాలనే భారంతో డోనా నిస్సి చేసిన ఈ ప్రయత్నాన్ని బహుగా ప్రసంశిస్తున్నా. దీన్ని అనువదించడంలో బహుగా ప్రయాసపడి తమ ఉచిత సేవలను అందించిన మేరి టేంజరీనా, డోనా నిస్సి, ప్రేమలతల అమూల్యమైన సహకారాన్ని అభినందిస్తూ, దేవుని దీవెన వీరికి బహుగా కలగాలని ప్రార్థిస్తున్నా. నూతన శైలిలో, ఆసక్తికరమైన విధానంలో అందించబడ్డా ఈ సండేస్కూల్ పాఠాలు మన సంఘాల్లో ఉపయోగించబడాలని, తద్వారా అనేక మంది బాల బాలికలు ప్రభువుకు చేరువ కావాలని ఆకాంక్షిస్తున్నా. త్వరలో మిగిలిన వాల్యూములు కూడా వెలుగులోనికి రావాలని ప్రార్థిస్తున్నా. బెన్నీ డిటిపి వర్క్ లేకుంటే ఈ పుస్తక రూపకల్పన సాధ్యమైయ్యేది కాదు. బైండింగ్ లో ప్రయాసపడి సకాలములో దీన్ని మనకందిస్తున్న హెచ్.బి.సి కుటుంబానికి కృతజ్ఞతలు. నూతన సంవత్సర ఆరంభంలో దీన్ని విడుదల చేయడం సంతోషం.

దేవుడు మిమ్మును దీవించును గాక!

**రెవ. బియ్యెస్ మోజెస్ కుమార్,** పి.హెచ్ డి.

# స్వాగతం!

ఈ పుస్తకములోని పాఠాలు 4 నుండి 9 సంవత్సరాల పిల్లల కొరకు ప్రత్యేకముగా రూపింపబడినవి. ఈ వయస్సులో ఉన్న పిల్లలను రెండు గ్రూపులు - అనగా బిగినర్స్(4-6), ప్రైమెరీ(7-9) లుగా విభజించి వేరువేరుగా తరగతులు తీసుకొనుట వలన, పిల్లలు వారి తోటి వయస్సు వారితో కలసి ఈ పాఠములు సులభముగా అర్థము చేసుకోగలుగుతారు.

**బిగినర్స్ (4-6) :** ఈ వయస్సు పిల్లలు చాలా హుషారుగా ఉంటారు కాని ఎక్కువ సేపు పాఠము వినలేరు. వీరు కేవలం 10-12 నిమిషాలు మాత్రమే మీరు చెప్పేది ఆలకించగలరు. వీరికి కథకు సంబంధించిన చిత్రాలు, వస్తువులు చూపిస్తూ చాలా క్లుప్తంగా బోధించాలి. ఈ పాఠాల్లో కలరింగ్ పేజీలు, ఆటలు, ఆక్టివిటీలు వారిని దృష్టిలో పెట్టుకొని రూపొందింపబడినవి.

**ప్రైమరీ (7-9) :** ఈ వయస్సు పిల్లలు కూడా చాలా హుషారుగా ఉంటారు. ప్రశ్నలు వేస్తారు. వీరు 15-20 నిమిషాలు వరకు మీరు చెప్పేది ఆలకించగలరు. వీరు కథలకు చాలా మక్కువ చూపుతారు. వీరికి కూడా కథకు సంబంధించిన చిత్రాలు, వస్తువులు చూపిస్తూ బోధించాలి. లేనియెడల మీరు చెప్పేది వారు ఎక్కువ సేపు ఆలకించరు. ఈ పాఠాల్లో కలరింగ్ పేజీలు, ఆటలు, ఆక్టివిటీలు వారిని దృష్టిలో పెట్టుకొని రూపొందింపబడినవి.

ఆక్టివిటిలు, క్రాఫ్ట్స్, ఆబ్జెక్ట్ టాక్స్ కు సంబందించిన వస్తువులు / వనరులు మీకు అందుబాటులో లేకపోతే, మీకు వీలైనంతవరకు అందుబాటులో ఉన్న వాటిని వినయోగించుకొనవచ్చు. సమయమును, వనరులను దృష్టిలో పెట్టుకొని మీరు తరగతికొరకు సిద్దపడండి. (ఈ పుస్తకములోని కలరింగ్ పేజీలు, ఆక్టివిటీలు, కాపీలు తీసి పిల్లలకు ఇచ్చుటకు సమకూర్చబడినవి)